కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
బసంతకుసుమాకర రస
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను కశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ,
ప్రైవేట్ లిమిటెడ్.
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్.
కలకత్తా-1.

Regd No. M 1118

సంపుటం 47 సంచిక 182

# ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

1895 నుంచి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS

బుధవారం 5-10-1960 x x x THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

# అమెరికా ప్రభుత్వం తన చర్యలకు పశ్చాత్తాపపడితేనే ఐక్‌తో చర్చ

## తటస్థరాజ్యాల ప్రతిపాదనకు రష్యాప్రధాని కృశ్చేవ్ జవాబు

### నేటి క్లిష్టపరిస్థితికి బాధ్యత వాషింగ్టన్‌దేనని తీవ్ర ఆరోపణ

ఐక్యరాజ్య సమితి (న్యూయార్క్), అక్టోబర్ 4: రష్యా-అమెరికా సంబంధాలకు క్షీణగతి పట్టడానికి దారి తీసిన చర్యలను ఖండించే సాహసాన్ని అమెరికా ప్రభుత్వం ప్రదర్శించే పక్షంలో అమెరికాతో సంప్రతింపులకు దిగడానికి తాను సిద్ధమేనని సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నిన్న స్పష్టపరిచారు.

ఐక్-కృశ్చేవ్‌లు సమావేశంకావాలనే తటస్థ రాజ్య పంచకం ప్రతిపాదనకు శ్రీ కృశ్చేవ్ సమాధానమిస్తూ ఇప్పటి ఉద్రిక్తతకు బాధ్యత అంతా అమెరికా ప్రభుత్వానిదే నన్నారు.

శ్రీ కృశ్చేవ్ సమాధాన లేఖలోని విషయాలు సోమవారం రాత్రి బయట పెట్టారు. శ్రీ కృశ్చేవ్ తన సమాధానంలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"సోవియెట్ ప్రభుత్వాధినేతతో సంప్రదింపులకు అమెరికా ఏ ప్రాథమిక షరతులైనా పెట్టడానికి ప్రయత్నిస్తే సంప్రతింపుల ద్వారా ప్రస్తుత సమస్యలను పరిష్కరించాలనే సదుద్దేశం దానికి లేదనే విషయం ఋజువైపోతుంది.

"ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలను అత్యవసర స్థాయి అవసరాలు జరిపి పరిష్కరించాలని సోవియెట్ ప్రభుత్వం ఎల్లప్పుడూ భావిస్తున్నది.

"నిరాయుధీకరణ వంటి ముఖ్య సమస్యపై అగ్రరాజ నీతిజ్ఞులు ఒప్పందం చేసుకొని ముఖ్యనిర్ణయాలు, పెద్ద నిర్ణయాలు చెయ్యవలసి ఉంటుంది.

"అందువల్లనే అధినాయక సమావేశం జరగాలనే సూత్రాన్ని రష్యా

(4 వ పేజీ చూడుడు)

### అమెరికా సహాయానికి ట్యునీషియా విజ్ఞప్తి

వాషింగ్టన్, అక్టోబర్ 8: ఫ్రాన్స్‌లోని ట్యునీషియా రాయబారి హబీబ్ బూర్జిబా (జూనియర్) అమెరికా అధ్యక్షుడి సహాయాన్ని అర్థిస్తూ తమ దేశం అధ్యక్షుడు హబీబ్ బూర్జిబా పంపిన విజ్ఞప్తి సందేశాన్ని ఐసెన్‌హోవర్‌కు అందజేసినట్లు తెలిసింది.

## 3-వ ప్రణాళికలో ఎక్కువ వాటాకు రాష్ట్ర ప్రభుత్వ కృషి

### ప్రజలు చేయూత ఇచ్చి తోడ్పడాలని ప్రణాళిక మంత్రి రంగారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 4: రాష్ట్రంలోని ప్రాథమిక అవసరాలు తీర్చేందుకు 3వ ప్రణాళికలో మనకు700కోట్లయినా కావాలి. అయితే ఇతర రాష్ట్రాలను దృష్టిలో ఉంచుకుని మనవాటాను మనకుమనము 482కు తగ్గించుకొని ప్రణాళికా సంఘంతో చర్చించాం. కాని వారు రాష్ట్రంవంతుకలిపి 800 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఇది మిక్కిలి విచారకరం అని రాష్ట్ర జనసంఖ్య. ఈ మొత్తం రాష్ట్ర అవసరాలకు ఏవిధంగాను సరిపోదు. దీనికి తోడు కృష్ణా-గోదావరి జలాలసమస్య తిరిగి తలెత్తడం మరింత బాధాకరం. ప్రణాళిక మొత్తాన్ని అధికంగా పొందేందుకు ప్రజలతో సహకారపడ సభ్యులలోను ప్రభుత్వం సంప్రదించి తన కృషిచేస్తుంది. ఇందుకు ప్రజలుకూడా ఐక్యకంఠంతో సేయవలసి ఇవ్వాలనిందిగా ప్రణాళికా మంత్రి శ్రీ రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు.

"సమగ్రమైన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ చట్టం త్వరలో రానున్నదనీ అందుకు పంచాయతీలకు విశేష అవకాశాలు కల్పించడమేగాక ఆయా గ్రామాలలో న్యాయనిర్వహణకుకూడా పంచాయతీలకు ఒప్పగించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని"కూడా ఆయన పేర్కొనడించారు.

తోట్లవల్లూరు గ్రామపంచాయతీ నూతన భవనానికి రంగారెడ్డి పెన్నుప్రారంభోత్సవం జరుపుతూ పై సంగతులు చెప్పారు.

కృష్ణాజిల్లా పంచాయతీ యూనియన్ అధ్యక్షుడు పొన్నూపాటిరామకోటయ్య అధ్యక్షత వహించారు. గ్రామ పంచాయతీ అధ్యక్షుడు గుత్తి వెంకట సత్యనారాయణ. స్వాగతపత్రం సమర్పిస్తూ రక్షు ప్రాంతంలో బ్లాక్ ఏర్పాటుచేయాలని కోరారు.

తోట్లవల్లూరు ప్రాంతంలో 4 వేల ఎకరాల లంకభూమికి డ్రైనేజి కల్పిస్తే 3 రెట్లు ఆహారోత్పత్తి సంభవించగలదని అవసరమైతే ఆ ప్రాంతాల రైతులు కూడా కొంత ఖర్చు భరిస్తారని శాసనసభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం తెలిపారు.

పార్లమెంటు సభ్యుడు మండలి వెంకటకృష్ణారావు కూడా మాట్లాడారు.

తూర్పుకృష్ణా విద్యాశాఖాధికారిగురువారెడ్డి కూడా మాట్లాడారు. గూడూరు అభివృద్ధికేంద్రం అధికారి టి. హెచ్. నాగభూషణాచార్యులు వందనమర్పించారు.

### కాంగోకు ఇండోనీషియా దళాలరాక

లియోపాల్డ్‌విల్లే, అక్టోబరు 8: నేడిక్కడికి రైలులో వచ్చిన 1,150 ఇండోనీషియా దళాలవల్ల సమితిదళాల సంఖ్య 18,000 వరకు పెరిగింది. ఒక దినం విశ్రాంతి తరువాత ఇండోనీషియా దళాలు "ఈక్వేటర్" రాష్ట్రానికి వెడతాయి.

## ఆంధ్ర కాంగ్రెస్ వర్గాలమధ్య రాజీ

### రంగారెడ్డి ప్రతిపాదనకు శ్రీ పంత్ ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 3: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోని విరుద్ధవర్గాలమధ్య సమాధానము కుదిరినట్లు, ఇక దేశీయ వ్యవహారాలమంత్రి పండిట్ పంత్ సమక్షములో లాంఛనంగా ఆమోదముద్ర పడి అమలుజరగటమే తరువాయి అనీ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిద్వారా తెలుస్తోంది.

శ్రీ కె. వి. రంగారెడ్డి అక్టోబరు ఒకటవతేదీన ఇక్కడికి వచ్చి దేశీయ వ్యవహారాలకు మంత్రి శ్రీ పంత్‌ను కలుసుకొని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోని ఉభయ వర్గాల వాదాలను వివరించుచేశారు.

కాంగ్రెసులోని ఉభయ వర్గాల నాయకులతో విడివిడిగా సంప్రదింపులు జరిపిన అనంతరమే తాము ఢిల్లీకి వచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి, 'ఆంధ్రపత్రిక ప్రతినిధి'తో చెప్పారు.

తనకు, ప్రదేశ్ కాంగ్రెసులోని ఇరు వర్గాలకు రాజీ కుదిరినట్లు, ఈ రాజీ పథకమునకు పండిట్ పంత్ ఆమోదము ఆశిస్సులు కూడా లభించినట్లు చెప్పారు. ఇక శేషించిన పనిఅల్లా ఉభయవర్గాల వారు ఢిల్లీవచ్చి శ్రీ పంత్ సమక్షములో ఆమోదించటము, అమలు జరుపటే అనీ ఉపముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ పంత్ ఇవాళ లక్నోకు వెళ్లారు. అక్కడినుండి వారు అస్సాం వెళతారు. తిరిగి వచ్చేదీన శ్రీ పంత్ రాజధానికి తిరిగి వచ్చినతరువాత ఈ రాజీ అక్టోబరు 15వ తేదీన ఖరారు అవుతుందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్య మంత్రి ఇవాళ బయలుదేరి హైదరాబాద్ వెళ్లవలసివున్నా శ్రీ ఢిల్లీ కోర్కెపై ఆగిపోయారు. రేపే బయలుదేరి వెడతారు. పండిట్ పంత్ సమక్షములో రాజీ చేసుకునే నిమిత్తము కాంగ్రెసులోని ఇరువర్గాలతో కలిసి శ్రీ రంగారెడ్డిగారు మరల ఢిల్లీ వస్తారు.

### పరిష్కారమార్గం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 3: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో ఏర్పడిన తిగాదా పరిష్కారమునకు శ్రీ నరోత్తమరెడ్డి తిప్పకొని ఐక్యసంఘటనవారికి ఆమోదయోగ్యమైన వ్యక్తి అధ్యక్షుడు అవుటకు అవకాశాలు కల్గించాలని ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి సూచించినట్లు తెలుస్తున్నది. అధికారవర్గము, ఒక్యసంఘటనలకు చెందిన మరో ఇద్దరిని చేర్చుకొని మంత్రివర్గమును విస్తరించాలనికూడా శ్రీ రంగారెడ్డి సూచించారట.

శ్రీ రంగారెడ్డి ఒకటవ తేదీన ఢిల్లీ వెళ్లేముందు ఉభయవర్గ నాయకులతో సంప్రదింపులు జరిపారు.



కేంద్ర పరిశ్రమలు, వాణిజ్యమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రివద్ద సెప్టెంబరు 29-న రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఖద్దరు హుండీలు కొంటున్న దృశ్యం.

## ఐక్ కృశ్చేవ్‌ల చర్చలకు బదులు అగ్రరాజ్య చతుష్టయ సమావేశం

### తటస్థరాజ్యాల తీర్మానానికి ఆస్ట్రేలియా సవరణ: ప్రచ్ఛన్నయుద్ధపు ధోరణేనని భారత్ విమర్శ

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 4: అగ్రరాజ్యచతుష్టయం అధినేతల సమావేశాన్ని "వీలైనంత త్వరలో" జరిపించాలని నిన్న ఆస్ట్రేలియా తటస్థరాజ్యాల ప్రతిపాదనకు ఒకసవరణను ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టింది.

భారత్ యుగోస్లావియా, ఐక్య అరబ్బు రిపబ్లిక్, ఘనా, ఇండోనీషియా దేశాలు సమిష్టిగా చేసిన ప్రతిపాదనలోని ఆఖరు పేరును తొలగించి, పై సవరణను ఆమోదించాలని ఆస్ట్రేలియా కోరింది.

తటస్థ రాజ్యాల ప్రతిపాదన అతి ముఖ్యమైనది కాబట్టి ఆలోచించటానికి తగినంత కాల వ్యవధి అవసరమని, ఈ దృష్ట్యా బుధవారం వరకు ఈ నివేదికపై చర్చను వాయిదా వేయాలని అర్జెంటైనా ప్రతినిధి కోరాడు.

గ్రీకు విదేశాంగ మంత్రి శ్రీ ఎవాంజిలాస్ అవెరాఫ్ మాట్లాడుతూ తటస్థ రాజ్యాలు ఏ లక్ష్యంలో తమ ప్రతిపాదనకు ప్రవేశపెట్టాయో, ఆస్ట్రేలియా కూడా అదేలక్ష్యంలో ఈ సవరణను ప్రతిపాదిస్తున్నదని, అయితే ఆలక్ష్య సిద్ధికి వేరే మార్గాన్ని సూచించినదని అన్నారు.

తటస్థ రాజ్యాల ప్రతిపాదనపై చర్చను వాయిదా వేయాలని కూడా శ్రీ అవెరాఫ్ కోరారు. కానీ క్యూబా ప్రతినిధి చర్చను వాయిదా వెయ్యకూడదన్నారు. తటస్థరాజ్యాలు ప్రతిపాదనను తక్షణం చర్చించటంవల్ల సమితి ప్రపంచక్లిష్ట పరిస్థితులను తగ్గించ గలుగుతుందని ఆయన అన్నారు.

క్యూబా ప్రతినిధి ఇంకా ఇలా అన్నారు: అగ్రనాయక సమావేశం జరపాలనే ఆస్ట్రేలియా సవరణ, ఐక్ కృశ్చేవ్‌ల సంప్రదింపులను తిరిగి కొనసాగించాలనే తటస్థ రాజ్యాల ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నది.

తటస్థ రాజ్యాల తీర్మానం గురించి ఆస్ట్రేలియా సవరణ గురించి ఐక్యరాజ్య సమితి బుధవారంనాడు చర్చిస్తుంది.

చర్చను వాయిదా వెయ్యాలనే తీర్మానం 45-8 వోట్లతో నెగ్గింది 20 మంది ఓటు చెయ్యలేదు.

### ఆస్ట్రేలియా సూచనకు భారత వ్యతిరేకత

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 8: అమెరికా రష్యా నాయకులు తిమసూలోచనలను పునః ప్రారంభం చేయాలనే శ్రీ నెహ్రూ ప్రతిపాదనకు ఆస్ట్రేలియా చేసిన సవరణను భారతదేశం నిరాకరించిందని దానికి వ్యతిరేకంగా ఓటు చేయగలదని భారత వర్గాలు నేడిక్కడ తెలియజేశాయి.

ఆస్ట్రేలియా ప్రతిపాదన "ప్రచ్ఛన్నయుద్ధధోరణి"లో ఉన్నదని అఫ్రో ఆసియావర్గాలు భావిస్తున్నది.

ఈమార్గాన రాజీ సాధించాలనుకోడం విచిత్రంగా ఉంది-" అని ఒక ప్రతినిధి అన్నాడు.

సభాధ్యక్షుడు శ్రీ ఎఫ్. బి. బోలాండ్ పంచరాజ్య తీర్మానం గురించి ప్రస్తావించి భారతప్రధాని శ్రీ నెహ్రూ తీర్మానంపై అప్పుడే వివరించి వున్నారన్నారు.

"శ్రీ నెహ్రూ నిన్న ఉదయంకూడా పంచరాజ్య తీర్మానం ముసాయిదాపై వీలైనంతి త్వరగా చర్చజరగాలనే అభిమతాన్ని వ్యక్తపరచి వున్నారు. సభ్యులెవ్వరూ అభ్యంతరం చెప్పలేదు కాబట్టి మధ్యాహ్నం విదేశాంగవిధానంపై ప్రసంగాలు పూర్తి కాగానే ఈ తీర్మానం చర్చకు తీసుకొంటాం" అని శ్రీ బోలాండ్ అన్నారు.

హంగరీ, హోండూరాస్, పనిజులా ప్రతినిధులు విదేశాంగ విధానంపై ఉపన్యసించవలసి వున్నది.

### ఆస్ట్రేలియా సవరణ

అధ్యక్షులు అలా చెప్పిన మీదట ఆస్ట్రేలియా, పంచరాజ్య తీర్మానం ముసాయిదాకు కొన్ని సవరణలు ప్రవేశపెట్టింది.

అమెరికా అధ్యక్షుడూ, సోవియెట్ ప్రధానీ ప్రథమ అత్యవసర చర్యగా తిరిగి సంబంధాలు సరిపుచ్చుకోవాలని, వివాదగ్రస్థ సమస్యలను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలనే తమ ఆశయాన్ని ఆ విధంగా అమలు పరచాలని పంచరాజ్య తీర్మానం పేర్కొంటున్నది. ఈ మాటలలోని తీవ్రతను తగ్గించడమే ఆస్ట్రేలియా సవరణ లక్ష్యమని అభిజ్ఞ వర్గాలు పేర్కొన్నవి.

"అగ్రనాయక సమావేశాలు సాధ్యమైనంతి శీఘ్రంగా జరగాల"ని కాని, ఆ అర్థం వచ్చేరీతిగా కాని సవరణ చెయ్యాలని ఆస్ట్రేలియా కోరుతున్నట్లు అభిజ్ఞులు అంటున్నారు.

సవరణలు చాలా హెచ్చుగా వున్నవని, వాటిని ఆమోదించే పక్షంలో అసలు ముసాయిదాకే ఎసరు రాగలదని ఒక అభిజ్ఞవర్గం పేర్కొన్నది.

బుధవారంనాడు జరుగనున్న సర్వప్రతినిధి సభలో ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ ఆర్. జి. మెంజీస్ ఈ సవరణల ఆమోదానికి ప్రయత్నించగలడంటున్నారు.

## పాకిస్తాన్ సరిహద్దులలో ఆఫ్ఘన్ సైన్యాల తరలింపు

### కాబూల్ రేడియో చే కరాచీ ఆరోపణ ఖండన

కరాచీ, అక్టోబర్ 4: ఆఫ్ఘన్ పాకిస్తాన్ సరిహద్దులో ఆఫ్ఘనిస్తాన్ వైపు ప్రజాసైన్యం కేంద్రీకరించబడి వుండలేదని కాబూల్ రేడియో ప్రకటించింది. కొండజాతులు నివసిస్తున్న ప్రాంతాలలో సంక్షోభం రేకెత్తించి ఆసాధుతో తనసేనలు పంపేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదని, ఈ ఎత్తుగడలను కొండజాతులవారు ప్రతిఘటిస్తూ వచ్చినారనికూడా కాబూల్ రేడియో తెలియజేసింది.

పాకిస్తానీ దళాలు ఘక్తూనులపై దాడి చేసి ఘక్తూన్ ప్రాంతాలను ఆక్రమించుకొన్నట్లు కూడా కాబూల్ రేడియో ప్రకటించింది.

పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్‌లకు సరిహద్దుగా డ్యూరాండ్ రేఖనుగుర్తించబోమని, ఘక్తూన్ కొండజాతి ప్రాంతం పాకిస్తాన్ పారతంత్ర్యంలో లేదని ఆఫ్ఘనిస్తాన్ వాదిస్తూ వున్నది.

ఆకొత్తప్రాంతం దురాక్రమణపై పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దౌత్య ప్రతినిధులు ఈ మధ్య నిరసనపత్రాలు అందజేసుకొన్నారు. ఆక్రమిత ఘక్తూన్ ప్రాంతాలనగరమండలంలోనికి పాకిస్తాన్ చొచ్చుకొని వచ్చినట్లు ఆఫ్ఘనిస్తాన్ అప్పుడు ఆరోపించింది.

### పాకిస్తాన్ నిరసన

కరాచీ, అక్టోబర్ 8: "బజేర్ ప్రాంతంలో ఆఫ్ఘన్ ప్రజాసైన్యాన్ని కేంద్రీకరించి శత్రుచర్యలకు సమాయత్తమౌతున్నందుకు" ఆఫ్ఘనిస్తాన్‌కు తీవ్రనిరసన తెల్పేందుకై పాకిస్తాన్ నిర్ణయించినట్లు అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది.

## 'సమితిలో చైనా సభ్యత్వం సమస్య వాయిదా వేయతగదు'

### సారధ్య సంఘం నిర్ణయంపైనా, సమితి అధ్యక్షుని ధోరణిపైనా మీనన్ తీవ్రవిమర్శ

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 4: మా సరిహద్దులపై దురాక్రమణకు పూనుకున్నప్పటికీ, ఐక్యరాజ్య సమితిలో చైనాకు ప్రాతినిధ్యము విషయంలో భారతదేశం దృఢధోరణిలో మార్పుఏమీ వుండదని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఐక్యరాజ్యసమితిలో చెప్పారు.

మా ఇబ్బందుల ననుసరించి ఐక్యరాజ్యసమితిలో వ్యవహారాలు సవ్యంగా సాగనిమీదట చెప్పారు.

ఐక్యరాజ్య సమితిలో చైనాకు ప్రాతినిధ్యమును ఇంకొక సంవత్సరం వరకు వాయిదావేస్తూ సంవిధాన సంఘముచేసిన సిఫార్సుకు తట్టీలుగా నేపాలు, గినీలు ప్రతిపాదించిన సవరణలను శ్రీ మీనన్ బలపర్చారు.

సాధారణసభలో చైనాచర్చ గురువారం ఉదయంవరకు వాయిదా పడింది. అంతవరకు అనేకమంది వక్తలు చైనాకు ప్రవేశము ఇవ్వాలని కోరారుగాని ఓటింగ్ వరకు రాలేదు.

శ్రీ మీనన్ ఇంకా ఇల్లా చెప్పారు: "ఇరుగు పొరుగు వారమనే యోచన లేకుండా సభ్యతలేకుండా చైనా భారతదేశ సరిహద్దులను అతిక్రమించింది. దురాక్రమణలను ఎదుర్కొనుటకు అవసరమైన చర్యలను మా దేశము తీసుకొని రక్షించుకోగలదు. ఇందుకు ఏమీ సందేహములేదు.

"చైనావారి చర్య ఇరుదేశాలమధ్య వుండవలసిన తీరుగా లేదు. వారిచర్య మా ఆక్రాంతుకు విరుద్ధముగనూ, శాంతికి భంగకరముగనూ వుంది. ఇది ఎంత బాధాకరమైనవిషయం అయినప్పటికీ అంతమాత్రముచేత ఐక్యరాజ్య సంస్థకు సంబంధించినంతవరకు ప్రాతిపదిక విషయాలలో మా దృక్పథములో మార్పు ఏమీవుండదు. చైనాకు సమితిలో ప్రవేశం ఇచ్చేవిషయంలో ఇల్లాంటి నిర్ణయానికివచ్చే అధికారము పారధ్యసంఘానికి లేదు"ని కూడా శ్రీ మీనన్ స్పష్టంచేశారు.

ఈ సమస్యను పూడ్చిపెట్టుటకు అమెరికా ప్రేరితి తీర్మాన ప్రతిపాదనకు అంగీకరించినందుకు అధ్యక్షుడు బోలాండ్‌నుకూడా శ్రీ మీనన్ గట్టిగా విమర్శించారు.

కోమింటాంగ్ ప్రతినిధులు అర్హతారహితులుగా జబర్దస్తీగా చైనా స్థానములో తిష్టవేశారనీ వారిని తిప్పించాలని శ్రీ మీనన్ అన్నారు.

"చిరుగు బాగా కుట్టలేదంటారా? కనబడకుండా కుట్టడంలోనే వుంది మనవైపుణ్యం! ఏంపరవాలేదు; వేసుకు చూడండి!"

### ప్రధాని నెహ్రూ ప్రయాణం వాయిదా

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 4: బుధవారంనాడు భారత దేశానికి బయలుదేరవలసిఉన్న ప్రధాని నెహ్రూ వారాంతం వరకూ న్యూయార్కులోనే ఉంటారని భారతీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

శ్రీ ఐసెన్‌హోవర్ శ్రీ కృశ్చేవ్‌ల సంప్రదింపుల పునరుద్ధారణకుగాను తటస్థరాజ్య పంచకం ప్రవేశపెట్టిన తీర్మానం సఫలమయ్యేటట్లు చూడడానికే శ్రీ నెహ్రూ తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.



# రు100లదొంగనోట్ల ముద్రణ నేరం

## పదముగ్గురు ముద్దాయిలపైన ప్రత్యేక న్యాయస్థానంలో విచారణ మొదలు

మద్రాసు, అక్టోబరు 3: డొంగనోట్ల ముద్రణాకేసులో ముద్దాయిలైన శ్రీ జి. కృష్ణన్, మరో 13 గురిని ఇవాళ ప్రత్యేక మాజిస్ట్రేటు శ్రీ డి. తిన్నాయి రన్ ముందు హాజరుపరచారు. నేరస్థులకు నేరారోపణ పత్రము, పాత్యు నకర్లు, ఇంకా ఈ కేసుకు సంబంధించిన కాగితాలను ఇచ్చారు.

నేడు ప్రాథమిక విచారణ ప్రారంభమై రెండుగంటలు విచారణ జరిగినతరువాత విచారణను అక్టోబరు 7 కు వాయిదా వేశారు.

నేరస్థులకు మిగిలిన కాగితాలన్నింటినీ అక్టోబరు 7 న ఇస్తారని ప్రత్యేక ప్రాసిక్యూటరు శ్రీ ఆర్. యన్. కృష్ణస్వామి రెడ్డియార్ మాజిస్ట్రేటుకు తెలియజేశారు.

కోయంబత్తూరు పట్టణ మాజిస్ట్రేటు ముందు పిరిపై ఇంతకు పూర్వము ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 120 (బి) (కుట్ర) 480 ఎ నుంచి డి (డొంగనోట్ల ముద్రణ) 109 క్రింద నేరారోపణ జరిగి వుంది.

నేరస్థులలో శ్రీ ధరన్ నాయర్ తప్ప మిగిలినవారందరు చిక్కారు. వారు: జి. కృష్ణన్, పి. బాలసుందరం, పి. ఎ. నారాయణస్వామి, ఎ. పడిపేలు పిళ్లై, జి. పద్మనాభన్, కె. ఆర్. యాంతోనీ, కె. ఎ. హమీద్, పి. పెరియస్వామి, పి. తంబు, వి.ఎ. మరుతాచలగౌండర్, పి. సి. జార్జి, బి. మురళీ ధరన్, ఐ. థామస్, ఇతరులతోపాటు అరెస్టు అయిన కురైకోస్, కె. బి. ఎస్. మణి అప్రూవర్లుగా మారారు.

ప్రాసిక్యూషన్‌వారు మొత్తముమీద 476 మందిని సాక్షులుగా పేర్కొన్నారు. నేరస్థులకు సరఫరాచేసిన కేసుకు ప్రాసిక్యూషన్‌వారు ఆధారముగా భావిస్తున్న పత్రాలే వెయ్యి పేజీలవరకు వున్నాయి.

తనిఖీ నిమిత్తము డొంగనోట్లను బాసిక్ ముద్రణాలయమునకు పంపారు. పరిశీలనానంతరము డొంగనోట్ల విలువరు 8 లక్షలవరకు వుండవచ్చని అంటున్నారు.

శ్రీధరన్‌నాయర్ ఇంకా అరెస్టు కావలసి వున్నందున అతనిపై కేసును విడగొట్టవలసిందిగా పబ్లిక్ ప్రాసిక్యూటరు న్యాయస్థానానికి విన్నవించారు.

మూడురోజులు చూద్దామనీ, అప్పటికీ దొరకకపోతే నాయర్‌పై కేసును విడగొట్టవచ్చని మాజిస్ట్రేటు చెప్పారు. మిగిలిన నేరస్థులు చాలాకాలంగా రిమాండులో వున్నందున ఆలస్యము జరగటం మంచిదికాదని అన్నారు.

మరుతాచల గౌండర్ తరఫు న్యాయవాది ఈకేసును కోయంబత్తూరుకు మార్పించుటకు హైకోర్టును కోరనున్నట్లు ఆసందర్భములో వివిధ పత్రాల పరిశీలన నిమిత్తము వ్యవధి ఇప్పించాలని కోరారు. రోజువారీ విచారణకు కార్యక్రమమును 7 వ తేదీన నిర్ణయిస్తామని మాజిస్ట్రేటు చెప్పారు.

జైలులో తిండి సరిగా వుండటంలేదని మరుదాచలగౌండర్ కేరళ ప్రాంతానికి చెందిన నేరస్థులు ఫిర్యాదు చేయగా ప్రాసిక్యూషన్ జైలు అధికారులకు పంపుతామని మాజిస్ట్రేటు అన్నారు.


### పిలింస్ డివిజన్
వార్తా చలన చిత్రములు

ఈవారంలో: ఆహారధాన్యాల నిల్వ చేయుట, ఆసక్తి కలిగించే విషయం; డాన్సింగ్ (కలర్), రోడ్డుపై వెళ్లే విధము (కొత్తది) మారుచున్న సమాజాన, రక్షణ ప్రధానవాదులు, ధనాగారములు ఇంకా ఇటీవలి భారతవార్తాదలనచిత్రాలు

సా॥ 6 గం॥ లకు. పిల్లల థియేటరు (మౌంట్ రోడ్, మద్రాసు). ప్రవేశము 25 న. పై. లు॥ DA 60/444.

### ఏజంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులోగల మా ఆఫ్‌సెట్ కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచికమిషను. నికరాలకు 25 శాతం పైబడి స్టాంపుతో వ్రాయండి.
Ajanta Art Calendar Mfg. Co., P. B. No. 255, MADRAS-1. or P. B. 962, Calcutta-1.


### నెల్లూరుజిల్లా జడ్జీగారి కోర్టులో
OP No 80 of 1960.

పిటీ॥ వర్తి సేని పెద కొండయ్య వగైరా పైనెంబరు పిటీషనర్లు రావూరు తా॥ గురవాయపాళెం గ్రామీయంలో తమ కూళ్కును విరపరచి, సదరు గ్రామీయం గ్రామమునకై అడ్వాన్సు కాంపెక్షనేషన్‌గా డిపాజిట్టు చేయబడిన రు 21,407 లను కోర్టుచెక్కు ద్వారా తమకిప్పించమని కోరుచు పిటీషన్ దాఖలు చేసివున్నారు. ఇందుకుసంబంధించిన ఆక్షేపణలున్న వారు 7-10-60 న కోరుకు హాజరై మనవి చేసుకోవలెను.

మొగల్లూరు శివయ్య, పిటిషనర్ల వకీలు.

### టెండరు నోటీసు

దివిలాలూకా, యార్లగడ్డ పంచాయతీలోని దిగువ రోడ్డు పనులకు 15-10-60 సా॥ 8 గం॥ లవరకు టెండర్లు తీసుకొనడమవును. సా॥ 4 గంటలకు టెండర్లు తెరువబడును.

1. తూర్పు బజారుకురద్దుపు వేయుట ఎస్టిమేటు రు. 850 డిపాజిట్టు రు. 45.
2. దక్షిణం బజారుకు మట్టి; ఇసుక వేయుట ఎస్టిమేటు రు. 400 డిపాజిట్టు రు. 20., 3. తూర్పు మూలపల్లి రోడ్డుకు ఇసుకవేయుట ఎస్టిమేటు రు. 160 డిపాజిట్టు రు. 10.

జి. ఎల్. నరసింహం, ప్రెసిడెంట్.

### తుమ్మపాల పంచాయతీ
ప్రకటన

తుమ్మపాల పంచాయితీ ఏరియాలోనికి అమ్మకమునకు లేబడు చెఱకుపై యీ క్రింద నుదహరించిన విధముగా వ్యాపారపు పంట రుసుము, తుమ్మపాల పంచాయితీ లో 1-4-61 దీ నుండి అమలులోనికి వచ్చునట్లుగా విధించతలచినది. సదరు పన్ను విధింపునకు ఎవ్వరికైన ఎట్టి అభ్యంతరములున్నచో, అట్టి అభ్యంతరములను, యీ పంచాయితీ కార్యనిర్వాహకోద్యోగి గారికి వ్రాతమూలముగా, యీ ప్రకటన పడిన దినమునుండి పదిహేను దినములవరకు తెలియచేయవలయునని యిందుమూలముగా ప్రకటించడమైనది.

ప్రతి ఒకటన్నకు అంతికు తక్కువ బరువుగల పొలికుకు—సం॥కకు 0-15.

(సం) ఆర్. వెంకటేశం,
కార్యనిర్వాహకోద్యోగి.
తుమ్మపాల, విశాఖపట్నంజిల్లా.

### ది బళ్లారి సెంట్రల్ కో ఆపరేటివ్ స్టోర్సు లిమి॥
బళ్లారి

ఈ క్రింద తెలియపరచిన ఉద్యోగములకు రిజిస్టర్డు తపాలా గాని అనుభవముగల అభ్యర్థులనుండి, యోగ్యతా పత్రముల కాపీలతో 10-10-60 తేదీ వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

| నెం. | ఉద్యోగ వివరం | జీతం స్కేలు & డి. ఏ. | అవసరమైన అర్హతలు |
|---|---|---|---|
| 1. | మెకానికల్ షిఫ్ట్ ఇంజనీరు | రు. 200-20-800 ఇబి-25-600 | మెకానికల్ ఇంజనీరింగులో డిగ్రీ మరియు పంచదార ఫ్యాక్టరీలో అనుభవము. |
| 2. | లేబర్ వెల్ ఫేర్ ఆఫీసరు | రు. 200-20-400 | ఆర్ట్సు, సోషల్ సైన్సు, కామర్సు, లేక లా యందు యూనివర్సిటీ డిగ్రీ, లేక రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన యే సంస్థనుండి గాని సోషల్ సైన్సు డిప్లొమా పొందియుండి, కన్నడంలో తగిన పరిచయం వుండవలెను. |
| 3. | శానిటరీ ఇన్‌స్పెక్టర్ | రు. 60-5-90-10-150 | శానిటరీ ఇన్‌స్పెక్టర్ సర్టిఫికేటు |
| 4. | కాంపౌండరు | రు. 60-4-100 | కాంపౌండర్ల శిక్షణ కోర్సు నందు ఉత్తీర్ణత. |
| 5. | మిడ్‌వైఫ్ | రు. 40-3-70 | మిడ్‌వైఫరీ శిక్షణ కోర్సు నందు ఉత్తీర్ణత. |
| 6. | టర్బైన్ ఆపరేటర్ | రు. 80-4-100-8-140 | టర్బైన్‌లందు ప్రాక్టికల్ అనుభవము. |
| 7. | వాహ్యూమ్ యింజను డ్రైవరు | రు. 40-3-70 | ప్రాక్టికల్ అనుభవము. |
| 8. | మిల్ ఇంజను డ్రైవరు | రు. 60-4-100 | సర్టిఫికేట్ పొందివుండవలెను |
| 9. | క్రష్టలైజర్ పంపు ఆపరేటరు | రు. 30-2-40 | ప్రాక్టికల్ అనుభవము |
| 10. | ఎర్ కంప్రెసర్ డ్రైవరు | రు. 30-2-60 | ప్రాక్టికల్ అనుభవము |

సెక్రటరీ,
ది బళ్లారి సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్, బళ్లారి.

# క్రీడారంగం

## గుజరాత్‌పై బొంబాయికి ఘనవిజయ సూచన

### నారికంట్రాక్టర్ తప్పతక్కిన బ్యాట్స్‌మెన్ వైఫల్యం ఫలితం

బొంబాయి, అక్టోబరు 3: బొంబాయి గుజరాత్‌పై ఇన్నింగ్స్ విజయం సాధించడం తథ్యమనే చెప్పవచ్చు. ప్రస్తుతపు జాతీయ క్రికెట్ ఛాంపియనులైన బొంబాయి రంజీ ట్రోఫీ పశ్చిమ మండలం తొలి పోటీలో గుజరాత్‌తో ఆడుతున్నారు.

బొంబాయి మొదటి ఇన్నింగ్స్‌లో గుజరాత్ కంటె 291 పరుగులు (మొత్తం 385) గావించి ఇంకా బిడు వికెట్లు వుండగానే "డిక్లేర్" చేసింది. దరిమిలా గుజరాత్ రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి ఆరు వికెట్లకు 76 పరుగులు చేసింది.

నేడు, రెండవరోజు, పోటీ ఆపు చేసే సరికి స్కోరు యిలా వుంది:

గుజరాత్: మొదటి ఇన్నింగ్స్—94.

బొంబాయి: మొదట ఇన్నింగ్స్—ఐదు వికెట్లకు "డిక్లేర్"చెయ్యగా 385. (ఎమ్. ఎల్. అప్టే 89, ఎస్. జి. అధికారి 96, ఉమ్రిగర్—77 ఔట్ కాలేదు, ఏ. ఎల్. వాడ్కర్ 53 ఔట్ కాలేదు, కంట్రాక్టర్ 85 పరుగులకు నాలుగు వికెట్లు నష్టపరిచారు).

గుజరాత్: రెండవ ఇన్నింగ్స్—ఆరు వికెట్లకు 76.

(కంట్రాక్టర్—37, దివాద్కర్ 10 పరుగులకు నాలుగు వికెట్లు నష్టపరిచారు).

## హైదరాబాద్ క్రికెట్ పోటీలు

### మొయినుద్దౌలా, లీగ్‌మ్యాచీల ఫలితాలు

హైదరాబాద్, అక్టోబర్ 3: మొదటి ఇన్నింగ్స్‌లో సికిందరాబాద్ ఎలెవన్ కంటె యిరువైన పరుగులు గావించిన ఫలితంగా కంబైన్డ్ కాలేజిస్ టీము మొయినుద్దౌలా బంగారు కప్పును నిలబెట్టుకొన్నది. పోటీ వ్యవధి పూర్తిఅయ్యేసరికి స్కోరు వివరమిది:

కంబైన్డ్ కాలేజిస్ మొదటి ఇన్నింగ్స్-249
(పద్మనాభన్ 80; ఆసిఫ్ ఇక్బాల్ రజ్వి 51; శ్రీరామ్ 32 పరుగులకు నాలుగు వికెట్లు)

రెండవ ఇన్నింగ్స్ ఎనిమిది వికెట్లకు 170.

(ఆసిఫ్ ఇక్బాల్ రజ్వి 40, భూషణ్ కుమార్ 32, బి. ఎస్. కృష్ణమూర్తి 62 పరుగులకు నాలుగు వికెట్లు నష్టపరిచారు.)

సికిందరాబాద్ ఎలెవన్ మొదటి ఇన్నింగ్స్ 219.

(వి. ఎమ్. ముద్దయ్య 41 శివరాజ్ 38, పద్మనాభం 43 పరుగులకు నాలుగు వికెట్లు అసిఫ్ ఇక్బాల్ రజ్వి 49 పరుగులకు మూడువికెట్లు నష్టపరిచారు.)

"ఏ" డివిజన్‌లీగ్‌లో ఫ్రండ్స్ క్రికెట్ క్లబ్, హైదరాబాద్ యూనియన్ క్రికెట్ క్లబ్‌లను జరిగిన మ్యాచి "డ్రా"గా అంతిమైంది. హైదరాబాద్ యూనియనుటీములోని శ్రీఎమ్. ఏముసీమ్ 59 పరుగులు చేసి ఔట్ కాకపోవడం ఒక విశేషం.

పోర్కురు సంగమ స్వరూపమిది:

ఫ్రండ్స్ క్రికెట్ క్లబ్ 151 (ఆర్. హోచ్‌కిర్క్ 41, డిస్లెనీ 40 శంకర్ 31 పరుగులకు ఐదువికెట్లు)

హైదరాబాద్ యూనియన్ క్రికెట్ క్లబ్: ఐదు వికెట్లకు 119.

(ఎమ్. ఏ. ముసీమ్ 59 ఔట్ కాలేదు; ఆర్. హోచకిర్క్ 28 పరుగులకు మూడు వికెట్లు.)

అంబర్ పేటలోని పోలీసు గ్రౌండ్‌లో ఈ పోటీ జరిగింది.

## భారత్‌లో పర్యటించే పాక్ క్రికెట్ జట్టు

కరాచీ, అక్టోబర్ 2: ఈ సంవత్సరాంతంలో భారత్‌లో పర్యటించగల పాకిస్తాన్ క్రికెట్ జట్టును ఎన్నుకొనే నిమిత్తం లాహోర్‌లో శిక్షణ కేంద్రం నిర్వహించదలచింది.

అక్టోబర్ 10 నుంచి నవంబర్ ఐదవ తేదీవరకు నిర్వహించబడగల ఈ కేంద్రంలో మొత్తము 33 మంది శిక్షణ పొందుతారు. అక్టోబర్ మాసాంతంలోనే వీరినుంచి 18 మందిని తుదిపారి ఎన్నుకొంటారు.

ఈసారి సెలక్షన్ కమిటీకి అధ్యక్షపదవి వహించుతానని శ్రీ ఏ. హఫీజ్ కర్దార్ చెప్పినారు.

## ప్రసాద్ జట్టుకు రామస్వామి ట్రోఫీ

### తిరుచీ జట్టుపై గెలుపు

మద్రాసు, అక్టోబర్ 4: ఆదివారం నాడు మద్రాస్ ఆర్యన్ క్లబ్ కోర్టులలో రజకెల పేట) లో జరిగిన క్లబ్‌లో టోర్నమెంటులో [illegible] ప్రసాద్ ఫైన్స్, గత రెండు సంవత్సరాలుగా ఛాంపియనులైన తిరుచీరపల్లి ఫోర్ట్ ఇన్‌స్టిట్యూట్‌ను 29-19, 29-19 పాయింట్లతో ఓడించి పి. రామస్వామి చెట్టి మెమొరియల్ ట్రోఫీని చేజిక్కించుకొంది.

ఈ టోర్నమెంటులో దాదాపు 80 టీములు పాల్గొన్నవి. ఆదివారం నాడు జరిగిన ఫైనలుపోటీలో విజయించిన టీములో కీలకస్థానం (సెంటర్) వహించిన శ్రీ వై. వి. రామప్రసాద్ దాదాపు కోర్టు అంతటిపై ఆధిపత్యం వహించి విజయమార్గంలో ముందడుగు వేశారు.

రెండుటీముల ఆటగాళ్ళు పేర్లు వి:

ప్రసాద్ ఫైన్స్: కన్నన్, త్రినివాసన్, రామప్రసాద్, ఎఫ్. ఎమ్. దాసు, తంగరాజ్.

తిరుచీ ఇన్‌స్టిట్యూట్: బాలన్, శేషాద్రి, వేలాయుధం, ఇబ్రహీం, నాదుస్వామి.

## ఆసన్‌కు సన్మానం

### లీప్‌జిగ్ వెళ్ళనున్న సమయంలో

మద్రాసు, అక్టోబరు 3: జాతీయ చతురంగ ఛాంపియన్ శ్రీ ఎమ్. ఆర్. ఆసన్ అంతర్జాతీయ చతురంగ పోటీలలో పాల్గొనే నిమిత్తం లీప్‌జిగ్ వెళ్ళనున్న సమయంలో ఆయన గౌరవార్థం సభ జరిగింది.

శ్రీ ఎస్. వెంకట సుబ్రహ్మణ్యంఅధ్యక్షత వహించారు.

చెన్నరాష్ట్రం బిలియర్డ్స్ సంఘ గౌరవ కార్యదర్శి శ్రీ టి. ఏ. మూర్తి, రాష్ట్ర బాల్ బాడ్మింటన్ సంఘం కార్యదర్శి శ్రీ బి. ఎస్. గోవిందరాజులు నాయుడు, అఖిల భారత చతురంగ సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. కె. నరసింహన్ ప్రభృతులు శ్రీ ఆసన్ ప్రజ్ఞా విశేషాన్ని ఉద్గడిస్తూ ప్రసంగించారు.

### రాష్ట్ర చతురంగ పోటీలు

నేటి సాయంకాలం వై. ఎమ్. సి. ఏ. (ఎస్‌ప్లనేడ్) లో జరిగిన రాష్ట్ర చతురంగ పోటీలలో ముఖ్య విశేషం టి. ఆర్. జయరామ్, టి. శిఖామణి ఆట "డ్రా" గావడం.

విదవలకొండ్ లో జరిగిన ఈమ్యాచీలో 86 వ ఎత్తు దిమ్మట ఆట ఉపసంహరించబడింది.

## సెల్వరాజ్ ఓటమి

### శ్రీలంక బిలియర్డ్స్ పోటీలలో

కొలంబో, అక్టోబర్ 3: అఖిల సింహళం బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో గతరాత్రి ఫైనల్సులో కెంగురూరు ఆటగాడు శ్రీ టి. ఏ. సెల్వరాజ్‌ను శ్రీ ఎమ్. జె. ఎమ్. లఫీర్ 1455-1087 పాయింట్లతో ఓడించారు.

శ్రీ లఫీర్ ఒక సందర్భంలో ఏకధాటిగా 106 పాయింట్లు, శ్రీ సెల్వరాజ్ ఒక సందర్భంలో ఏకధాటిగా 87 పాయింట్లు సాధించారు.

## జోన్స్ ఆశయం

ఎడిన్‌బరో, అక్టోబర్ 3: ఈ సంవత్సరం ప్రపంచం ఏమేటూర్ బిలియార్డ్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు కొన్న శ్రీ విల్సన్ జోన్స్ (భారత్) వచ్చేసారి అనగా 1962 లో ఆస్ట్రేలియాలో తిరిగి పోటీలు జరిగినప్పుడు ఛాంపియన్‌షిప్‌ను తిరిగి సాధించేందుకు ప్రయత్నించగలనని నేడిక్కడ చెప్పారు.

ఈ సంవత్సరం మొత్తం 28 మ్యాచీలు జరుగగా 200 మంది ప్రేక్షకులుమాత్రమే వాటిని తిలకించారు.

## పనుకొల్లు జట్టు విజయం

### సూజివీడు చెదురుడు పోటీలలో

సూజివీడు, అక్టోబర్ 1: 9 వ అఖిల భారత చెదురుడు పోటీలు నిన్నటితో ముగిసినవి. ఈ పోటీలలో పనుకొల్లు టీము విన్నర్సుగాను, మద్రాసు సదరన్ రైల్వే ఎథిలిటిక్ అసోసియేషన్ రన్నర్సుగాను వచ్చినవి.

ఆటలు ముగిసిన తరువాత ప్లానిక గిఫోర్టు మెమొరియల్ హాస్టలు [illegible] జరిగినది. మునసబు శ్రీ కే. పి. నారాయణరావు విజేతలకు 250 రూపాయల విలువకలిగిన కప్పులు, రోలింగు కప్పును, రన్నర్సుకు 150 రూపాయల విలువకలిగిన కప్పును పంచిపెట్టారు. విజేతలకు ఇచ్చిన కప్పులను గుడివాడ వాస్తవ్యులు, శ్రీ కళారి సత్యనారాయణ రన్నర్సుకు నూజివీడు వాస్తవ్యులు శ్రీతిరువూరు మధుసూదనరావు, శ్రీయువ మండల సత్యన్నారాయణ, శ్రీబొబ్బిలి శ్రీ మన్నారాయణ, శ్రీ బి. డి. యం. ప్రసాదరావు కమిటీవారికి యిచ్చారు.

దక్షిణ రైల్వే (పెరంబూరు) ఇన్‌స్టిట్యూట్ జట్టు ఐక్యతకు మెచ్చి ప్రత్యేక బహుమతి కమిటీ వారు యిచ్చారు. మొత్తం టీములలో మిక్కిలి నైపుణ్యం ప్రదర్శించినందుకు మద్రాసు సదరన్ రైల్వే టీములో, శ్రీ కె. కోటీశ్వరరావుకు బంగారు పతకము, శ్రీ పి. మాధవరావుకు (శనివారపుపేట టీము) బంగారు పతకము, పోతురెడ్డిపల్లి టీములోని శ్రీ సుంకరసుబ్రమణ్యం (వయస్సు 15 సం॥లు)కు వెండి మెడలు, శ్రీ వై. ప్రసాదరావు (కనుమూరు టీము)కు వెండిమెడలు కమిటీవారు యిచ్చారు.

మద్రాసు సదరన్ రైల్వే (రన్నర్సు) టీములోని శ్రీ మొపర్తు వెంకటేశ్వర్లుకి ప్రేక్షకులలోని ఒకరు వెండి కప్పును బహూకరించారు. పైయిచ్చిన బంగారు పతకములు ఏలూరు నివాసి శ్రీ ఎ. యస్. ఆర్. కిష్టా యిచ్చారు. శ్రీ సి. వి. జి. శ్రీమూర్తి సందనముతో సభ ముగిసినది. (మ. వి.)

## తెనాలి కన్యకా పరమేశ్వరి సత్రం

### కల్యాణమండపం, సభాశాల నిర్మాణానికి శంకుస్థాపన

తెనాలి, అక్టోబరు 3: తెనాలిలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సత్రం పైభాగంలో కల్యాణమండపం, సభాశాల నూతనంగా నిర్మించడానికి సెప్టెంబరు 30-న సత్రం కమిటివారి యాజమాన్యాన శంఖుస్థాపనోత్సవం సంకా వెంకటవిరభద్ర పార్వతీశ్వరరావు దంపతులు చేశారు. సభకు శ్రీ సంకా వీరభద్రయ్య (శేష్ఠి) అధ్యక్షతన వహించారు. సత్రం కమిటీ కార్యదర్శి శ్రీ సంకా వెంకటేశ్వర్లు దాతలు విరివిగా విరాళాలివ్వాలని సభికులకు విజ్ఞప్తిచేశారు. లోగడ విరాళాలిచ్చిన దాతల పేర్లను కమిటీ సభ్యులు శ్రీ శిఖాకొల్లు మహేశ్వరుడు చదివి వినిపించారు. ఇప్పటికి 12,00 లు దాకా విరాళాలు వసూలయినవని సభలో ప్రకటించారు. సత్రం కమిటీ అధ్యక్షులు శ్రీ కొత్తమూసు సాంచారయ్య వందన సమర్పణం చేశారు.

శ్రీ కన్యకాపరమేశ్వరి వైశ్యవిద్యానిధి సంఘంవారి యాజమాన్యాన కంకిపాటి సుబ్బారావు వైశ్యవిద్యార్థి వసతి గృహ నిర్మాణానికి సెప్టెంబరు 30 తేదీన కంకిపాటి రామమోహనరావు దంపతులు శంఖుస్థాపనచేశారు. సభకు గుంటూరు పౌరప్రముఖులు శ్రీ కర్రూపర రామకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. వైశ్యవిద్యానిధి సంఘం అధ్యక్షులు శ్రీ సి. పార్థసారథి మొదలుగువారు దాతలు విరివిగా విరాళాలివ్వాలని విజ్ఞప్తిచేశారు. దాదాపు 10,000 ల రూపాయిలు వసూలు అయినాయి. విద్యానిధి కార్యదర్శి శ్రీ త్రిపురమిల్లు శ్రీరాములు వందన సమర్పణంచేశారు.

# ఆకాశవాణి

[తెలుగులో వార్తలు — ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు — ఉ॥ 8; మ॥ 1-30; రా॥ 9]

### గురువారము, అక్టోబరు 6
### హైదరాబాద్-(ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 కార్యక్రమ వివరణ 6-40 భక్తి రంజని 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 ఇండియన్ మ్యూజిక్ 8-55 హిందూస్థానీ సంగీతం

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీ సంసార్ (ఉర్దూ) 1-30 విజయవాడనుండి రిలే 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉ. వా. 2-20 సాహిత్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 3-45 (విజయవాడనుండి రిలే)

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 మరాఠీ శ్రోతలకు 7-15 స్వీయ కవిత (ఉర్దూ) 7-30 పుస్తక సమీక్ష 7-45 రాగం, తానం, పల్లవి 8-30 ఢిల్లీ నుండి రిలే 8-40 విరామ సంగీతం 8-45 వి. ఆర్. ఛేక్కర్: శాస్త్రీయ సంగీత్ 9-15 ఉ. వా. 9-30 జాతీయ ప్రబంధ కార్యక్రమం 10-00 వి. ఆర్. ఛేక్కర్: శాస్త్రీయ సంగీత్ 10-30 ప్రసార సమాప్తి.

### హైదరాబాదు-బి
(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 ఎస్. శ్రీనివాస శర్మ: వయొలిన్ 1-30 ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతం 2-20 వయొలిన్ 2-50 ప్రసార సమాప్తి, 8-45 ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7,30 ఎ వలె 9-15 లలిత్ సంగీత్ 9-30 ఎ వలె 10-30 ప్రసార సమాప్తి.

### విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తి రంజని 7-15 కె.కణ్ణన్: వేణువు 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదునుండి రిలే) కె. కణ్ణన్: వేణువు 1-30 ఆంగ్లమున ప్రసంగం 3-30 వయొలిన్ 3-45 మాధ్యమిక పాఠశాలలకు 4-15 వాతావరణ సూచన

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 7-45 (మద్రాసునుండి రిలే) 8-30 (ఢిల్లీ నుండి రిలే) 8-40 లలిత సంగీతం 9-15 ఫిల్మ్ సంగీతం 9-30 (హైదరాబాదునుండి రిలే) 10 సంగీత నాటక గీతాలు 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

### మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళ గానం 7. తుదిప్పాడల్ కళి 7-10 నేటి కార్యక్రమ వివరణ, 7-15 త. వా. 7-30 హైమవతీ త్యాగరాజన్ 8. మధురగీతం

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళము) 1. మహిళా మండలి (స్త్రీల కార్యక్రమము) 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2. త. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళము)

సా॥ 5-30 సి. వి. రాంగోపాల్: వాదస్వరం 6-05 ప్రాంతీయ కెయిదికళి 6-15 (తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 ప్రసంగము (తమిళము) 7-40 వాద్య సంగీతం 7-45 సంగీత కార్యక్రమం 8-30 రేడియో వార్తలు (ఢిల్లీ నుండి రిలే) 8-40 వాద్య సంగీతం 8-45 సంగీతమాల 9. కౌసల్యా రామకృష్ణారెడ్డి: వీణ (తమిళ అనువాదము) 10. సంగీతామృతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### మద్రాసు-(బి)
(211.8 మీటర్లు)

ఉ॥ 6-55 మద్రాస్ ఎ వలె 7-15 సంగీతమంజరి 7-30 మద్రాస్ ఎ వలె

మ॥ 12. కార్మికుల కార్యక్రమము (తమిళము) 12-30 ఎ వలె 1. కదంబం 1-40 గానమంజరి 2. మధురగీతం 2-10 ఎ వలె.

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము 5-50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము) 6. ఆం. వా. 6-05 మద్రాస్ ఎ వలె 6-15 కార్యక్రమ వివరణ (తమిళము) 6-20 ఎ. డి. ఇందిర 7-15 వీణ, వయొలిన్: నిలయ విద్వాంసులు 7-45 ఎ వలె 8-30 శ్రోతలకోసం పాటలు 9. ఆం. వా. 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 (హైదరాబాద్ నుండి రిలే) 10. ఎ వలె 10-30 ప్రసారసమాప్తి.

## నెల్లూరు పాండురంగసమాజం
### లక్షల రూపాయల భవన ప్రారంభోత్సవం

నెల్లూరు, అక్టోబరు 3: స్టోనహౌస్ పేటలో శ్రీ పాండురంగ అన్నదాన సమాజానికి నెల్లూరు వైశ్యులు లక్షరూపాయలకుపైగా ఖర్చుచేసి భవనం నిర్మించారు. దీనికి సెప్టెంబరు 30 వ తేదీన శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త (ఎం. ఎల్. ఏ.) ప్రారంభోత్సవం చేశారు. కిటెర్లు జిల్లా జడ్జి శ్రీ దర్శి రంగయ్యశెట్టి సభకు అధ్యక్షతవహించి వ్యాపారస్థుల పిల్లలకు వాణిజ్యవిద్య చెప్పించు కోవాలని, కొన్ని కళాశాలలను ఏర్పరచుకొనడం అవసరమని చెప్పారు.

బొమ్మిశెట్టి వీర భద్రయ్య నివేదిక చదివారు. వేలంపల్లి కృష్ణయ్య శెట్టి పెద్దలుపంపిన సందేశాలను చదివి వినిపించారు. విద్వాన్ శ్రీ వనమా వెంకట రమణయ్యగుప్త సమాజంతరఫున సన్మాన పత్రం సమర్పించారు. సమాజం అధ్యక్షులు శ్రీ కొమిశెట్టి ఆదికేశవయ్య, శ్రీ సీతయ్యగుప్తకు కొత్త వస్త్రాలను సమర్పించారు. విద్వాన్ గర్రె సత్యనారాయణ సమాజ సంయుక్త కార్యదర్శి శ్రీ అయితా సుబ్బరాయుడు చేసిన సేవను కీర్తిస్తూ పద్యాలు చదివారు. శ్రీ పామల రాధాకృష్ణయ్య సమాజానికి చేసిన సేవను ప్రసంగిస్తూ కొత్తవస్త్రాలు బహూకరించారు.

సింహపురి వాణీజ్య మండలి అధ్యక్షులు శ్రీ యడ్లపల్లి వెంకటేశ్వర్లు శ్రీయుతులు పామల రాధాకృష్ణయ్య, పైడాసుబ్బరామయ్య, శేషీ, పెనుబోలు సుబ్బయ్యశెట్టి, కేసు క్రిష్ణదాసుగార్లు సభలో ప్రసంగించారు.

శ్రీ సీతయ్యగుప్త తన ప్రసంగంలో ఈ అన్నదాన సమాజం పూర్తిగ వైశ్యుల సహకారంతో కట్టినప్పటికి అన్నికులాలవారికి వినియోగపడేట్టు చూడాలన్నారు. కాలానుగుణ్యంగా మార్పు చెందాలని అభిప్రాయ భేదాలు వచ్చినప్పుడు కోర్టులకుపోవడం మంచిదికాదని, న్యాయశాస్త్రం తెలిసిన మధ్యవర్తులద్వారా పరిష్కరించుకోవాలని విజ్ఞప్తిచేశారు.

సుమారు 100 మంది పాల్గొన్న ఈ సభ సమాజం అధ్యక్షులు శ్రీ కె. ఆదికేశవయ్య వందనసమర్పణతో ముగిసింది.

# మార్కెట్ ధరలు

## హైదరాబాద్
హైదరాబాదు, అక్టోబరు 4:
(శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.)

| | |
|---|---|
| 1 సన్నబియ్యం కొత్తవి | 96.54/75.12 |
| 2 దొడ్డుబియ్యం | 56.26/57.61 |
| 3 అక్కుళ్ళు బియ్యం | 59.19/61.90 |
| 4 పంబరు బియ్యం | 58/50 |
| 5 గొట్టిబియ్యం | 53.58/54.40 |
| 6 నెం. 24 బియ్యం | 66.98/68.77 |
| 7 ఎస్. కె. బియ్యం | 64.70/66.54 |
| 8 కుసుమబియ్యం | 5,.84/60.29 |
| 9 కె 12 బియ్యం | 66.52/63.41 |
| 10 ఢిల్లిభోగాలుబియ్యం | 61.62/62.53 |
| 11 తెల్లజొన్నలు | 49.65/48.28 |
| 12 చాపిజొన్నలు | 43.76/44.65 |
| 13 పచ్చజొన్నలు | 31.25 |
| 14 పసుపు | 105/116.10 |
| 15 కందులు | 46/49.12 |
| 16 ఎర్ర

# సహజీవనమో - సర్వనాశనమో తప్ప గత్యంతరం లేదు

## యుద్ధానికి తావులేని నవప్రపంచ నిర్మాణమే నేటి కర్తవ్యం: సమితిసభలో నెహ్రూ హెచ్చరిక

### తటస్థరాజ్యాల తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని భారత ప్రధాని విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 3: "సహజీవనమో, సర్వనాశనమో—ఇదే నేటి ఐక్యరాజ్యసమితియొక్క ప్రధాన సమస్య—యుద్ధరహిత ప్రపంచ నిర్మాణం సాధించలేకపోతే సమితి ఆశయం సఫలం కానట్లే" అని భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నేడు సమితి సర్వప్రతినిధిసభలో ఉద్ఘాటించారు.

ఐక్-కృశ్చేవ్‌ల తక్షణ సమావేశాన్ని అర్థిస్తూ తటస్థరాజ్యపంచకం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా ప్రధాని నెహ్రూ సర్వప్రతినిధి సభను అభ్యర్థించారు. తీర్మానపు ప్రధాన ఉద్దేశ్యం అయా దేశాలను తప్పిపరచటంకాదనీ, ప్రస్తుత అంతర్జాతీయ వ్యవహారాలలోని ప్రతిష్టంభనను తొలగించటానికి ఉద్దేశింపబడిన ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడగలదనే ఆశాభావాన్ని వెల్లడించారు.

'ఐక్యరాజ్యసమితిలో అన్ని దేశాలకూ ప్రాతినిధ్యం ఇవ్వటం మన ఆకాంక్ష. అందువల్ల చైనా సభ్యత్వానికి వ్యతిరేకంగా ఏ విధమైన వాదనా సరళి అయినా అసాధారణంగానే ద్యోతకమౌతుంది' అంటూ ప్రధాన మంత్రి సమితిలోకి చైనాను చేర్చుకోవాలి అని అన్నారు.

'మాకూ చైనాకు సరిహద్దుల విషయంలో గల తగాదాలు మీకు తెలుసు. అయినప్పటికీ చైనాకు సమితిలో సభ్యత్వం ఉండాలి అనే మా భావన మాలో ఇంకా ఉంది. పెద్ద సమస్యల విషయంలో ఈ విధమైన దృక్పథం అవసరం. చైనా సభ్యత్వం సరియైనదీ సక్రమమైనదీ.' అన్నారు శ్రీ నెహ్రూ.

#### మంగోలియాకు సభ్యత్వం

'మంగోలియా విషయంలో భారతదేశానికి ఆసక్తి ఉంది. మా సంబంధాలు ఈనాటివి కావు. 1500 సంవత్సరాల గతానికి సంబంధించినవి. మంగోలియనులు శాంతికాముకులు. కాని మంగోలియాకు సమితి సభ్యత్వం ఎందుకు ఇవ్వలేకున్నదో భారతదేశానికి అర్థం కావటంలేదు. మంగోలియా సమితి ప్రణాళికను ఎమన్నా ఉల్లంఘించిందా?' అన్నారు శ్రీ నెహ్రూ.

#### ఐక్ కృశ్చేవ్‌ల సమావేశ అవశ్యకత

'అగ్రతీయుడు శ్రీ ఐసెన్‌హోవర్ శ్రీ కృశ్చేవ్‌తో సంప్రతింపటానికి విముఖత వెల్లడించారు. అయినా తటస్థరాజ్యపంచక తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా స్వసభ్య సమావేశాన్ని కోరుతున్నాను. ప్రపంచంలోఉన్న వైవిధ్యానికి కారణం అమెరికారష్యాలకుగల భేదాభిప్రాయాలే కాదనీ, ఇతర దేశాలకు సంబంధించిన అనేక ప్రధాన భిన్నాభిప్రాయాలు కూడా కారణమని శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు.

ఆయన అభిప్రాయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తాను. ఇవి మహత్తర సమస్యలు. ఈ సమస్యలను ఏ రెండు దేశాలుకానీ, ఎన్నో దేశాల వర్గాలు కానీ నిరయింపలేవనేది వాస్తవం. ఈ విషయాలు ఇక్కడ నేలనాలుగు దెరగులనుండీవచ్చి సమావేశమైన అన్ని దేశాలకూ సన్నిహితమైనవి, అత్యంత ప్రధానమైనవి. ఈ విధమైన భావంతోనే మాలో కొందరం ఈ తీర్మానాన్ని సర్వప్రతినిధి సభలో ప్రవేశపెట్టటం జరిగింది.

సంప్రతింపులు తిరిగి ప్రారంభం కావటంవల్ల ఐంద్రజాలిక పద్ధతిలో పరిష్కారం ఏర్పడుతుందని మేము అనుకోవటంలేదు. అనేకదేశాలు దీర్ఘకాలం కృషిచేస్తేనే కాని ఈ సమస్య పరిష్కారం కాదు.

"అయితే ఒక సంగతి ప్రస్తుతం ప్రపంచం చాలా ప్రమాదభరితే పరిస్థితిలో ఉంది. ఈ రెండు మహత్తర అగ్రరాజ్యాల సంయుక్త కృషివల్లనే—అది యెంతో తక్కువస్థాయిలో అయినా కావొచ్చు—పరిస్థితుల గమనమార్గంలో భేదం వచ్చితీరుతుందని మా అభిప్రాయం.

ప్రపంచంలో అంతర్జాతీయ సంబంధాలలో నానాటికీ విద్వేషం క్రోధం పెరిగిపోతోంది. దీనికి ఏదో ఒక విధమైన పరిష్కారమార్గం కనిపెట్టాలనుకున్నాం. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టాం. అయితే యీ తీర్మానంలో ఏ ప్రత్యేక పరిష్కార మార్గాన్నిమాత్రం సూచించలేదు.

క్రొత్తగా ఉద్భవించిన అవరోధాలను తొలగించే దృక్పథంతో సమితి సర్వప్రతినిధిసభ ఈ సమస్యను పరిశీలించి శీఘ్రంచవలేకుండా కొర్యసాధ్యంకొరకు కృషి చేయాలని మేము ఇంకా భావిస్తూనే ఉన్నాం. సమితి అగ్రతీయులన్నట్లు వ్యక్తిగతి, లేక అధికారయుతి సంబంధభాంధవ్యాలకు అతీతమైన సమస్య ఇది మనం మానవజాతి భవిష్యత్తుతో వ్యవహరిస్తున్నాం. ప్రస్తుత పరిస్థితులను మెరుగుచేయటానికి అన్నివిధాలా కృషి చేయాలి. ఈ దృష్టితోనే మేము తీర్మానాన్ని ప్రవేశపెట్టాం. ఇందులో పేర్కొన్న ఇరువురు అగ్రనాయకుల మధ్యనే కాదు ప్రపంచ సమస్యలపై ప్రపంచ ప్రజాసముచ్చయం భవిష్యత్తులో సంప్రతింపులు జరుపటానికి ఇందువల్ల మార్గం ఏర్పడుతుంది. వీలైనంతత్వరలో ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించమని అభ్యర్థిస్తున్నాను.

మా అయిదురాజ్యాల అభ్యర్థనపై శ్రీ ఐసెన్‌హోవర్ నాకొక సమాధానం వ్రాశారు. ఆ సమాధానంలో ఆయన త్వరలో తాము కృశ్చేవ్ కలుసుకునే అవకాశాలను సూచించకపోయినా లేఖమాత్రం ఆశాజనకంగానే ఉంది. మా అభ్యర్థనను ఆయన సంపూర్ణంగా తృణీకరించలేదు. ప్రపంచంలోని జటిలత్వాన్నీ విద్వేషాన్ని తగ్గించాలని ఆయన చాలా ఆకాంక్షతో ఉన్నారు.

ప్రపంచం ప్రచ్ఛన్న యుద్ధంతో మునిగి తేలుతున్నది. ప్రజలలో అత్యధిక సంఖ్యాకులలో ఇరుగు పొరుగు వారిగా జీవిద్దామనే ఆకాంక్ష ఉన్నది. సమస్యను భౌతిక దృక్పథంతో కాక మానవీక దృక్పథంతో పరిశీలించాలి. నిచవు పద్ధతులలోనించి మంచి ఎప్పుడూ ఉద్భవించదు. అదే మా గాంధీ మహాత్ముని ప్రవచనం. గౌతమ బుద్ధుడు విజయానికి విలువ లేదన్నాడు. అందరూ విజయులైనదే నిజమైనవిజయం. అందువల్ల విజయానికి నిజమైన విలువలేదు అని అన్నాడు. ఇదే వారు ప్రపంచానికిచ్చిన సందేశం.

#### ఐక్యరాజ్య సమితి జననం

1945లో వ సంవత్సరంలో నానాజాతి సమితి జెనీవాలో సమావేశమైంది. ఆరోజుల్లో అక్కడ ఉన్నాను. హిట్లర్ ప్రపంచాన్ని బెదిరిస్తున్న రోజులు. యూరప్ మొత్తంలో సైనిక సమీకరణలు జరుగుతున్నాయి. స్థావరాలు వెలుస్తున్నాయి. కాని నానాజాతి సమితి గోళ్లు గిల్లుకుంటూ కూర్చుంది. చేసినది శూన్యం. యుద్ధం వచ్చింది. యుద్ధం జరుగుతుండగానే అణుయుగం ప్రారంభమైంది. చివరికి నాగసాకీ హిరోషీమాల మీద అటం బాంబులు పడాయి. మహాబయంకరమైన విషమ పరిణామం. ఆ భీభత్సాన్ని చూసిన ప్రజలు హాహాకారాలు చేశారు. ఇందులోనించే శాంతి వాంఛ ప్రజాహృదయాలలో ఉద్భవించింది. పర్యవసానం మహోన్నతమైన ఆదర్శాలతో ఐక్యరాజ్య సమితి ఉద్భవించింది.

#### శాంతికి సమితి కృషి
#### నెహ్రూ జోహార్లు

సమితి ఉద్భవించే సందర్భంలో అగ్రరాజ్యాలకూ, తదితర రాజ్యాలకూ తగు తగు విధమైన ప్రాతినిధ్యం కల్పిస్తూ సమితివ్యవస్థ ఏర్పడింది. ప్రపంచ ప్రజ దాన్ని ఆమోదించింది. అయితే అప్పట్లో సమితిలో ఆఫ్రికా ఆసియాలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉండేది. అక్కడ బలసరాజ్యాలు అధికంగా ఉండటమే దానికి కారణం. అయితే కాలం గడించింది. బలసలు స్వతంత్రమవసాగాయి. సమితిలో సభ్యదేశాల సంఖ్య పెరుగుతూ వచ్చింది. సమితి అనేక సందర్భాలలో ప్రపంచ శాంతి కొరకు గణనీయమైన సేవ చేసింది. సమితితో నాకు కొన్ని విషయాలలో భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. అంతమాత్రాన సమితిసేవలను తోసిరాజనటం అన్యాయం. ఒకవేళ ఎవరన్నా ఐక్యరాజ్యసమితి అనేది లేదంటే అలాంటి సమితిని నిర్మించాల్సిన భాగ్యత మనది.

ప్రపంచంలో బలసవిధానం ఇంకా అనేక ప్రాంతాలలో ఉంది. వర్గ, జాతి సమస్య అనేక ప్రదేశాలలో ముఖ్యంగా ఆఫ్రికాలో ఇంకా ప్రబలం

(రేపటి పేజీ చూడుడు)

## లావోస్‌లో యుద్ధవిరమణ

### ప్రభుత్వంతో సంప్రతింపులకు హక్కుతో పార్టీ నిర్ణయము

వియంతియన్, అక్టోబరు 8: తటస్థంగా ఉంటున్న వియంతియన్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపేందుకు తన హక్కుతో పార్టీ (కమ్యూనిస్టుల బలపరిచే పాథెట్‌లావో ఉద్యమం) త్రైసభ్య సంఘాన్ని ఏర్పాటుచేసిందని యువరాజు సేఫానౌవాంగ్ ప్రకటించాడని పాథెట్‌లావో రేడియో నేడు పేర్కొన్నది.

హక్కుతో పార్టీ కేంద్రసంఘం తీసుకున్న ఈ నిర్ణయాన్ని లావోస్ తటస్థ ప్రధాని శ్రీ సేవన్నా ఫౌమాకు తెల్పుతూ యువరాజు తంతివార్త పంపారని పేర్కొన్నది.

లావోస్ అంతటా ప్రశాంత పరిస్థితి ఏర్పడకపోయినా చాలాచోట్లయుద్ధము నిలిచిపోయినట్లు వార్తలందాయి.

#### అమెరికా సైనిక సహాయం

లావోస్‌కు తాత్కాలికంగా అమెరికా సైనికసహాయం ఆపుచేయబడిందని అమెరికా సహాయ కార్యక్రమాధికారి శ్రీ విల్లిస్ పామర్ చేసిన ప్రకటనను ఖండిస్తూ అమెరికా రాయబారి కార్యాలయం ప్రకటించింది.

"శ్రీ పామర్ ప్రకటన అనధికారమైనది. లావోస్‌కు అమెరికా సైనిక సహాయము అందుతూనే ఉన్నది" అని ప్రకటన పేర్కొన్నది.

## లారీలలో "లోడు కంట్రోలు"

ఏలూరు, అక్టోబరు 8: పశ్చిమగోదావరిజిల్లా మోటారులారీ ఆపరేటర్ల సంఘం వారు చేసుకున్న తీర్మానం ప్రకారం 1-10-60నుంచి చట్టానికిలోబడి "లోడు కంట్రోలు" పెడుతున్నట్టు కార్యదర్శి శ్రీ శిరిపల్లి ధర్మారావు ఒక ప్రకటన చేశారు.

## 'పార్లమెంటరీప్రభుత్వాన్ని నిలబెట్టి కాంగో అఖండత్వాన్ని కాపాడాలి'

### సమితి కర్తవ్యం: నెహ్రూ విజ్ఞప్తి

### పరాయి సేనల ప్రమేయం విషయమై దర్యాప్తు జరపాలని ప్రధానమంత్రి సూచన

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 3: కాంగోలో ఎన్నికైన ప్రస్తుత పార్లమెంటుకు సహకరించి ఆ పార్లమెంటు కార్యక్రమం సక్రమంగా జరిగేటట్లు చూడటమే సమితివారి కర్తవ్యం అని ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నేటిరాత్రి సమితి సర్వప్రతినిధి సభకు విజ్ఞప్తి చేశారు.

సమితివారు పంపిన సేనలు కాక ఇంకా ఏవీ విదేశీ దళాలు కాంగోలో ఉన్నాయి; లేక ఏవీ యితర వ్యక్తులు కాంగోలో ఉన్నారు ఆ దళాలు కానీ, ఆ వ్యక్తులుకానీ స్థానిక వ్యవహారాలలో ఎంతవరకూ జోక్యం కలుగచేసుకుంటూ ఉన్నారు. అనే విషయం విచారించటానికి కాంగోకు ప్రత్యేకంగా ఒక ప్రతినిధి వర్గాన్ని సమితివారు పంపించాలనికూడా శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

'కాంగోలో ఉన్న బెల్జియం సేనలు కానీయండి, తత్సాదృశాలు కానివ్వండి వెంటనే కాంగోనుండి తొలగిపోవాలని భద్రతాసమితి అనేకపర్యాయాలు స్పష్టం చేసింది. ఈ నిర్ణయం ఇంతవరకూ పూర్తిగా అమలు జరగలేదు. అమలు జరగకపోవటం అవాంఛనీయం. గత చరిత్ర దృష్ట్యా ప్రస్తుత పరిస్థితులలో కాంగో నుండి అన్ని విధాల సైనిక దళాలు వెళ్ళిపోవాలి అనే విషయం అత్యంత ప్రధానమైనదని నాకు అనిపిస్తున్నది.'

#### 'కాంగో అఖండత్వాన్ని కాపాడాలి'

క్రొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఈ రాజ్యపు శ్రేయస్సును చూసి సహించలేని కొందరు వ్యక్తులు విధ్వంసక శక్తులను ప్రోత్సహిస్తున్నారు. వేలకొలది బెల్జియనులు, వీరిలో మిలిటరీవారు కూడా ఉన్నారు. ఇంకా కాంగోలోనే ఉన్నారని తెలుస్తున్నది. గత బలస చరిత్ర దృష్ట్యా వీరంతా కాంగోలో ఉండటం—అది ఏ పేరుతో అన్నా కానీయండి— ఆక్రమణ క్రిందనే వస్తుంది. ఇది చాలదురదృష్టకరమైన విషయం. ఇది దేశంయొక్క నాశనానికి దారితీస్తుంది. కాంగోయొక్క ఏకత్వం అత్యంతప్రధానమైనదని మనం గుర్తించాలి. అనేకత్వం అంతర్యుద్ధాలకు దారితీస్తుంది. కాంగో ఏకత్వ ప్రాతిపదికమీదనే శాంతి ఆధారపడి ఉంది. అంతరంగిక వ్యవహారాలలో విదేశీరాజ్యాలు ఏవిధమైన జోక్యమూ కలిగించుకోకూడదు. ఏవర్గానికీ మరో వర్గానికి వ్యతిరేకంగా ఏవిధమైన ప్రోత్సాహమూ ఇవ్వకూడదు. ఐక్యరాజ్యసమితి వహించవలసిన పాత్ర కేవలం మధ్యవర్తిత్వ భూమిక—కాంగో కేంద్రప్రభుత్వ సక్రమ పరిపాలనకు సమితి దోహదం చేయాలి.

ఇదివల కాంగోవిషయం చర్చించటానికి సర్వప్రతినిధిసభి అత్యవసర సమావేశం జరిగింది. ఈసమావేశ నిర్ణయాలు కాంగోలో అనుసరించాల్సిన విధానాలనూ కూర్పులను స్థూలంగా నిర్ణయించాయి. ఇది చాల సవ్యంగా ఉన్నాయి. వీటిని అమలుచేయాలి. కాంగో పరిస్థితి ఐక్యరాజ్యసమితి బాధ్యతను పెంచింది.

#### కాంగో అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళిక

కాంగో అభివృద్ధికి సహకరించటం చాల దీర్ఘకాలీన బృహత్ప్రణాళిక. తమయొక్క మంచికి కానీయండి చెడుకు కానీయండి తమనాయకత్వాన్ని సృష్టించుకోవాల్సిన భాగ్యత కాంగో ప్రజలది. నాయకత్వం అనేది ఒకరు పైనుండి ఆపాదించేది కాదు. అలాంటి ప్రయత్నం చేయటం సంఘర్షణకు దారి తీయటమే అౌతుంది. పోలీసువారి బాధ్యతను ఐక్యరాజ్యసమితి ఎల్లకాలమూ స్వీకరించజాలదు. మరొక బాహ్యశక్తి ఈ విషయాలలో జోక్యం కలిగించుకోజాలదు కూడా.'

#### వారమెంటు పనిచేసేలా సమితి తోడ్పడాలి

'కాంగోలో ప్రస్తుతం ఒక పార్లమెంటు ఎన్నుకోబడి ఉంది. అది పనిచేస్తున్నట్లు కనిపించటం లేదనుకొండి, అది వేరేవిషయం.

ఆ పార్లమెంటు తన కార్యక్రమాన్ని నిర్వహించుకునేందుకు సహకరించటమే సమితియొక్క బాధ్యతగా నాకు కనిపిస్తున్నది. అలా చేయటంవల్ల ప్రజల సమస్యలను ప్రజలే తమ పార్లమెంట్ ద్వారా పరిష్కరించుకోవటానికి మనం సహకరించినవారం అౌతాము. పార్లమెంటు అంటే కాంగో ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్లమెంటని కాగు. పార్లమెంటు సక్రమంగా పనిచేయటం మొదలు పెడితే అంతర్జాతీయ భేదాభిప్రాయాలు వాటంతట అవే అంతరిస్తాయి. అతి త్వరలో ఈ సర్వప్రతినిధి సభలో తన స్థానాన్ని కాంగో ఆక్రమించగలదని నేను విశ్వసిస్తున్నాను" అని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అన్నారు.

## ఉపాధ్యాయుల ప్రాథమిక అవసరాలు తీర్చకపోతే....

### ప్రాథమిక విద్యాభివృద్ధి కష్టమని కేంద్ర విద్యామంత్రి శ్రీ మాళి హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 8: ప్రాథమిక ఉపాధ్యాయులకు కనీస వేతనమివ్వాలి. వారిని గుర్తింప, వారి స్థాయితోపాటు నిర్జీవమైవున్న ఉపాధ్యాయ శిక్షణా సంస్థలను అభివృద్ధి పరచాలి. అని కేంద్ర విద్యాశాఖ మంత్రి డా॥ శ్రీమాలి నేడిక్కడ చెప్పారు.

ప్రాథమిక ఉపాధ్యాయుల శిక్షణపై 8 దినాల జాతీయ సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ డా॥ శ్రీమాలి ఇలా అన్నారు.

"మూడవ ప్రణాళికలో ప్రాథమిక విద్యాభివృద్ధికై గొప్ప కృషిచేయవలసి వున్నది. 180 లక్షలమందిపిల్లలకు ప్రాథమిక విద్యబోధించవలసినమూడవ ప్రణాళికలో పేర్కొనబడింది. కాని ప్రాథమిక విద్య ప్రమాణాన్ని కూడా అభివృద్ధిపరచటము తప్పని సరి."

ఇలాంటి సదస్సు జరగటము యిదే ప్రథమం. వివిధ రాష్ట్రాలనుండిసుమారు 80 మంది ప్రతినిధులు సదస్సుకు హాజరైనారు.

అన్ని రాష్ట్రాలలోని ప్రాథమిక ఉపాధ్యాయుల ప్రతిపత్తి, ఎన్నిక, నియామకం, జీతము తక్కిన సర్వీసు నిబంధనలపై కేంద్ర విద్యామంత్రిత్వశాఖ వివరంగా నివేదికలు తియారుచేసింది.

ఈ నివేదికలు సదస్సులో పరిశీలించబడుతివి. ఉపాధ్యాయ శిక్షణాసంస్థల విస్తరణకై చేసిన ప్రతిపాదనలపై తుది నిర్ణయం జరుగుతుంది.

"తమతో సమాన యోగ్యతగల ఇతర ఉద్యోగుల కిస్తున్న కనీస వేతనాన్ని ఉపాధ్యాయులు కోరటమున్యాయము. ఉపాధ్యాయుల వేతనాలు పెంచేందుకు విద్యామంత్రిత్వశాఖ ప్రణాళికా సంఘంతో చర్చిస్తున్నది. ప్రణాళికపై తుదినిర్ణయము జరిగేలోపల ఏసంగతీ తెలుస్తుంది. ప్రాథమిక విద్యాభివృద్ధి ఎంత అవసరమైనా, ఉపాధ్యాయుల ప్రాథమిక అవసరాలు తీర్చకపోతే కష్టపడవలసి వస్తుంది.

మూడవ ప్రణాళికను ఎదుర్కొనేందుకు విద్యాశాఖ పాలనాయంత్రాంగం ఉత్సాహంతో పనిచేసేటట్లు చేయాలి. అని డా॥ శ్రీ మాలి చెప్పారు.

## రెడ్‌క్రాస్ సంస్థకు 25 వేల విరాళం

### రాయబారి బంకర్ బహూకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 8: భారతదేశంలో ముఖ్యంగా పంజాబ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో వరదబాధితుల సహాయార్థం 25 వేల రూపాయిలచెక్కును అమెరికా రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ ఇండియన్ రెడ్‌క్రాస్ సెక్రటరీ-జనరల్ సి. కె. లక్ష్మణన్‌కు సెప్టెంబరు 28 వ తేదీని అందజేశారు.

అమెరికా దౌత్యకార్యాలయం తరపున శ్రీ బంకర్ చెక్కు ఇస్తూ భారతదేశంలో వరదబాధితుల సహాయార్థం 10 వేల డాలర్లు (47,680 రూపాయిలను) అమెరికన్ రెడ్‌క్రాస్ సంస్థ అంతకుముందు విరాళంగా ఇచ్చినసంగతి జ్ఞప్తికితెచ్చారు. "ఇటీవలి వరదలు నన్నూ, భారతదేశంలో ఉన్న తోటి అమెరికన్లకు దుఃఖకారణమైనవి మాకెంతో బాధకలిగించినవి" అన్నారాయన.

వరదబాధితులు తమ గృహాలనూ, జీవితాలనూ పునరుద్ధరించుకొనే నిమిత్తం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలతో సమష్టిగా సల్పుతున్న అకుంఠిత సేవను ఆయన శ్లాఘించారు.

ఈ విరాళంలో అధికభాగం పంజాబ్‌లోని రోటక్ సాంగ్రూర్, పాటియాలా జిల్లాల్లోని బాధితుల సహాయార్థం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీఖర్చు పెడుతుంది. తితిమ్మా సొమ్ము పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు సమానంగా బాగా దెబ్బతిని, జీవితం తారుమారయినవారికి వినియోగింపబడుతుంది.

ఈ సహాయం చేసినందుకు మేజర్-జనరల్ లక్ష్మణన్ కృతజ్ఞతలు పలికుచూ, అమెరికన్ రెడ్‌క్రాస్ సంస్థకు 1954 మొదలు 56 వరకు సేవ చేసిన రాయబారి బంకరుకు రెడ్‌క్రాస్ సంస్థ అంటే మహాప్రీతి అని తనకు తెలుసునన్నారు.

## మధ్యరకపు రేవుల అభివృద్ధి

### జాతీయ నౌకాశ్రయ సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబరు 2: మధ్యరకపు రేవుల అభివృద్ధి సంఘం ఇటీవల భారత ప్రభుత్వానికి అందజేసిన వివరాలను వివరంగా పరిశీలించుటకు ఢిల్లీలో జాతీయ నౌకాశ్రయ సంఘం ఈ నెలలో సమావేశమవుతుంది.

టూటికోరిన్, మంగుళూరు, పరదీప్, పోరుబందర్ రేవులు అభివృద్ధిపరచాలని సైతం సంఘం సిఫార్సు చేసింది. టూటికోరిన్, మంగుళూరు రేవుల అభివృద్ధి పథకాలను మూడవ ప్రణాళికలో చేర్చాలని మద్రాసు, మహారాష్ట్రప్రభుత్వాలు పట్టుపడి చేస్తున్నవి.

అభివృద్ధి సంఘం నివేదికపై రాష్ట్రప్రభుత్వాలు తమ అభిప్రాయాలను తెల్పాయి.

ఏజంటు కావలెను

దినమతి అయిన చేతిగడియారములు, టేబిలుగడియారములకు ఆర్డర్లు ప్రచారం చేయుటకు కావలెను. కమిషను హెచ్చింపబడినది. వివరములకు వెంటనే వ్రాయండి.

VIJAYA RAJAN WATCH CO
P.B. No: 3068, Bombay-3.

రంగునుగూర్చి యోచింపుడు
...దానిని
రొబ్బియలాక్
కలర్‌జెట్ తో పూర్తిచేయండి



ప్లాస్టిక్ ఎమల్షన్ పెయింట్ & సూపర్‌గ్లాస్ ఎనామెల్

గృహాలంకరణయొక్క ప్రస్తుత పంథా సంతోషదాయకము. వర్ణ సమ్మిశ్రితము. నవ నాగరిక సాంప్రదాయము. ఇదంతయు మీకు సులభమగును. ఎక్కువ ఖర్చులేకుండగను దొరకుటకు. మీరు రొబ్బియలాక్ సూపర్ గ్లాసుయమ్నూ. ప్లాస్టిక్ ఎమల్షన్ పెయింట్లన్నూ మీ గృహాంతర అలంకరణకు ఎంచుకొనవలయును.

మీ అలంకారికునకు మీరు పరిపూర్ణ దూరు రంగుయొక్క నమూనాను చూపుడు — పరధాగాని. ఇంకే పదార్థమునాని. దానితో కలిసి మెరిసి పోవునట్లు, వ్యతిరేకమైనట్టి ధాయంను అతడు చూపగలుగును.

మరువవద్దు—ఎల్లప్పుడు మీకు సహాయముచేయుటకు మేము తయారుగాఉన్నాము.

జెన్సన్ అండ్ నికల్సన్ వారి కలర్ ఎక్స్పెర్ట్ సర్వీసునకు వ్రాసినగాని, ఫోను చేసినగాని రంగుల స్కీములమీద నిపుణ సలహా పొందగలరు.

జెన్సన్ అండ్ నికల్సన్
రొబ్బియలాక్ నిర్మాతలు

JN/P/3145




కొద్ది సన్‌లైట్
చాలా బట్టలను ఉతికింది
—అట్లు చేసినట్టేది దాని అధిక నురగ

కళ్లారా చూస్తే నమ్మకం: శంకరం నీళ ఉతికిన మెరిసే తెల్ల వస్త్రాను చూచి చాలా సంతోషించినట్లున్నాడు. తెల్లగాను, కాంతిగాను, ఉతుకబడిన ఈ బట్టల దొంతర, దుప్పట్లు, తువ్వాళ్లు, చూడండి — ఇవన్నీ అంత కొద్ది సన్‌లైట్‌తో ఉతుకబడినవి!

సన్‌లైట్‌యొక్క గుణవంతమగు సమృద్ధియైన నురగ బట్టలను చాలా శుభ్రముగా ఉతుకును మరియు బాదక్కర్లేకుండానే బట్టలోగల ప్రతీ మురికి అణువునూ కొలగించి వేయును! దీనిని మీరే స్వయంగా ఋజువు చూచుకోండి!

సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును

S.247-X76TE

## గంటల పంచాంగం

కార్యరినామ సం॥ ఆశ్వయుజ బ॥ ప్రథమ
1960 సం॥ అక్టోబర్ 5 బుధవారం
బు॥ ప్రథమ రా. 2-54 రేవతి రా.12-31
వర్జ్యం వ. 12-38 ల 2-18 కు.
బ॥ ద్వితీయ అక్టోబరు 6 గురువారం
గు॥ ద్వితియరా.2-34 అశ్విని రా.12-48
వర్జ్యం రా. 8-46 ల 10-28 కు.

ఆంధ్రపత్రిక

ఒకటేయని యొనరించిన
పకపక యుత్రియము తన మనంబున కగు బా
టొదుంతు పని పేయుమనికి
పరాయణము పరమధర్మపథముం శెల్లన్.
(మహాభారతము)

కార్యరినామసం॥ ఆశ్వయుజ బ॥ ప్రథమ
బు ధ వా రం

## నెహ్రూ ప్రసంగం

సమితిలో శ్రీ నెహ్రూ ప్రసంగించారు; ఆ ప్రసంగాన్ని అన్ని దేశాలవారు హర్షిస్తున్నారు. ఎందుచేతనంటే, అందులో వీరు ప్రపంచ సమస్యలను ఎంతో అనాసక్తంగా, వున్నవాటిని వున్నట్లు నిరూపించారు. ఆ ప్రసంగం ప్రపంచప్రజలహృదయాంతరాళాలలో మెదులుతున్న శాంతివాంఛను ప్రతిధ్వనించింది. "ప్రపంచం యుద్ధం పాలు కాకుండా దాన్ని సమష్టిగా రక్షించవలసివున్నది. యుద్ధంతో నిమిత్తం లేని ప్రపంచ వ్యవస్థను నిర్మించడమే సమితి ప్రయోజనం" అని శ్రీ నెహ్రూ అన్నమాటలతో ఏకీభవించనివారుండరు.

అయితే అలక్ష్యాన్ని సాధించడం ఎట్లా అన్నదే ఇప్పుడు ప్రధానమైన సమస్య. ఇందుకు రష్యా కొన్ని మార్గాలను సూచిస్తున్నది; అమెరికా కొన్ని మార్గాలను పేర్కొంటున్నది; ప్రధాని కొన్ని మార్గాలను సూచిస్తున్నారు. ఈ మార్గాలు ఒకేవిషయాన్ని గూర్చి వస్తున్న కారణంచేత సామాన్యజనం ఇది ఏమిటా అని తబ్బిబ్బు పడుతున్నారు. ఇవి ఒకేలక్ష్యాన్ని సాధించడానికి ఉద్దేశించివైనందువల్ల అందరి దృష్టిలోను ప్రపంచం అభిలషిస్తున్న శాంతే ప్రధానమైనదని తేలుతున్నది. ఇంతవరకు ఇది తేలింది గనుక దీనిని సాధించేపద్ధతి ప్రస్తుతం జటిలంగా వున్నా, కాస్తకాస్త సరళం అయి ప్రపంచాన్ని ఒకే మార్గానికి తెచ్చేందుకు సహాయపడవలసివుంటుంది.

ఇప్పుడు ప్రపంచశాంతి సాధన విషయంలో నిరాయుధీకరణ ముఖ్యమైన గడ్డు సమస్యలను అట్లా పదిలితే అగ్రరాజ్యాల నిజాయితీని పరీక్ష చేయగల లఘు సమస్య ఒకటి వున్నది; అదే కాంగో సమస్య. ఎవరు ఎన్ని అన్నా అగ్రరాజ్యాల అనవసర ప్రమేయం వల్ల ఈ సమస్య తేలిగ్గా పరిష్కారం అయ్యేది జటిలం అయిపోయింది. వీరి తగాదాలలో సమితి కార్యదర్శి, సమితి అధికారవర్గము కూడా అనేక కష్టాలు పడవలసివచ్చింది. ఈ విషయంలో అగ్రరాజ్యాలు అనవసరంగా ప్రమేయం పెట్టుకుంటున్నందువల్ల, భద్రతామండలి తీర్మానాలను అమలు పరచడం కూడా సమితి అధికారవర్గానికి కష్టం అవుతున్నది. ఈ విషయాన్ని అగ్రరాజ్యాలు గ్రహించకపోతే సమస్య మరీ జటిలమై తీరని వ్యవహారంగా పరిణమించి ప్రపంచ శాంతికే భంగం కల్గించినా ఆశ్చర్యపడవలసిందేమీ లేదు.

సమితి కార్యదర్శి ఈ విషయాన్నే అనేకసార్లు స్పష్టం చేసివున్నారు. తమమీద సమితి పెట్టిన బాధ్యతలను సరిగా నిర్వహించ నివ్వవలసిందిగా ఆయన అనేకసార్లు కోరారు. ఇంతకీ ఆ బాధ్యతలు ఏమిటి? ప్రధాని నెహ్రూ సమితిలో చేసిన ప్రసంగంలో ఈ బాధ్యతలను స్పష్టంగా పేర్కొన్నారు. (1) కాంగో పార్లమెంటును సరిగా పనిచేయనివ్వాలి. (2) కాంగోలో వున్న ప్రతి విదేశీ సైనికుడిని (సమితి సేనలు మినహా) బయటికి పంపివేయాలి. ఈ రెండు పనులను సమితి సాధించగల్గితే కాంగోలో శాంతి ఏర్పడగలదనడంలో అతిశయోక్తి ఏమీలేదు. కాని ఇప్పుడు అక్కడ ఒక అగ్రరాజ్యంఅండ చూసుకొని ఒకరు, మరొక రాజ్యం అండ చూసుకొని మరొకరు పరస్పరం ఘర్షణ పడుతూ దేశక్షేమం సంగతే మరిచిపోయి ప్రవర్తిస్తున్నారు.

అందుచేతనే ప్రధాని నెహ్రూ ఈ విషయమై చేసిన సూచనలు చాలా ముఖ్యమైనవవుతున్నాయి. కాంగోలో విదేశీ సైన్యాలు ఏమన్నా వున్నాయేమో పరిశీలించేందుకు ఒక సంఘాన్ని వేయవలసిందిగా ఆయన సమితిని కోరారు. ఇది గ్రాత్తసూచన కాదు. లావోస్‌లో ఆ మధ్య కొంత కల్లోలం జరుగగా, సమితి ఒక పరిశీలక బృందాన్ని ఇదేరకం ప్రయోజనాన్ని ఆశించి పంపించింది. ఇప్పుడు కాంగోకు అట్టి సంఘాన్ని పంపించడం ప్రయోజనకరమైన విషయమే అవుతుంది. పైగా ప్రధాని నెహ్రూ సూచించినట్లు ఒక పరిశీలకబృందాన్ని పంపిస్తే కాంగో పరిస్థితులు చాలావరకు విశదం అవుతాయి. అంతేగాక కాంగోలో కాంగో ప్రజలు కోరుకునే నాయకత్వం ఏదో కూడా తేలుతుంది. దానికిముందుగానే అక్కడి విదేశీసేనలు వైతొలగడం, పార్లమెంటు సమావేశం కావడం ముఖ్యంగా జరగవలసిన పనులు అని వేరే చెప్పవలసిన అవసరం లేదు.

## కేంద్ర ఉద్యోగులపై కేసులు

### ఆంధ్ర ప్రభుత్వంచే ఉపసంహరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 5: సాధారణ సమ్మె సందర్భమున కేంద్రప్రభుత్వ ఉద్యోగులపై అమలులోవున్న 81 కేసులను ఉపసంహరించుకోవటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు నిశ్చయించారు. ఈ 81 కేసులలో పది బయటవారిపైన వున్నాయి. ఇంగులో శ్రీ సత్యనారాయణరెడ్డిపై కేసుకూడా చేరివుంది.

విజయవాడలోను ఇతర కేంద్రాలలోను దక్షిణరైల్వే ఉద్యోగులందరినీ పనిలోకి తీసుకున్నట్లు శ్రీ సత్యనారాయణరెడ్డి చెప్పారు.

## సమాజసేవలో స్త్రీలు శ్రద్ధవహించాలి

### గవర్నర్ సతి సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 4: సమాజసేవయందు, అందులో ప్రత్యేకముగా కుటీరాల్లోవుంటే వెనుకబడినవర్గాల వారిపట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని శ్రీమతి లలితాసాచార్ నిన్న స్త్రీలకు సలహాఇచ్చారు.

బర్కత్ పురాలో ఆంధ్రయువతీ మండలి రజతోత్సవ ముగింపుసభలో మాట్లాడుతూ ఏ మురికివాడకైనా పరిశుభ్రంగా వుండవలసిందిగా చెప్పటానికి సంసిద్ధముగా వున్నట్లు శ్రీమతి లలితాసాచార్ తెలియజేశారు.

ఆదరము, అభిమానము లేనిదే జనాన్ని ఆకర్షించటం కష్టమని అన్నారు. 25 సంవత్సరాలనుండి అమూల్యమైన సేవ చేస్తున్నందుకు మండలిని ప్రశంసించారు. ఈ సందర్భంలో ప్రత్యేకముగా శ్రీమతి సీతాకుమారి పేరును పేర్కొన్నారు.

మండలి అధ్యక్షురాలు రాణీ సరళాదేవి స్వాగతము చెప్పారు. శ్యామలాదేవి వందనము అర్పించారు.

## సమితిలో తీవ్రస్థితి

### హామర్‌షెల్డ్‌పై కృశ్చేవ్ విసుర్లు ఫలితం

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), అక్టోబరు 4: "శ్రీ హామర్ షెల్డ్‌ను మేము నమ్మము, నమ్మజాలము" అని సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ తిరిగి విమర్శించిన ఫలితంగా తీవ్రముఖం పట్టిన ఉద్రేకాలు తిరిగి విజృంభించే సూచనలు కన్పించినవి.

శ్రీ కృశ్చేవ్‌ను కలుసుకొన్న తటస్థ రాజ్యాల నాయకులు సమితి కార్యదర్శి పదవి విషయంలో మార్పులను ఆయన యిప్పుడు కోరబోడనుకొన్నారు.

అయితే కొన్ని సరతులపై కాని కృశ్చేవ్‌ను కలుసుకొనేందుకు ఐక్య అంగీకరించని కారణంగా తటస్థ రాజ్యాలు ఎవ్వరినీ సమాధానపరిచే స్థితిలో లేవని, అందువల్ల పరిస్థితి మరింత విషమం కాగలదని అంటున్నారు.

"ముందున్నది ఏమిటో చెప్పలేకుండా వున్నాము" అని ఒక జాత్యప్రతినిధి అన్నారు.

## కేసరి పాఠశాల నూతన భవనాలు

### ఆంధ్ర దేవాదాయశాఖ మంత్రిచే ప్రారంభోత్సవం

మద్రాసు, అక్టోబరు 3: ఇక్కడి త్యాగరాయనగర్‌లో ఉన్న కేసరి పాఠశాలలో కొత్తగా నిర్మించిన శ్రీ గోగినేని పెద్ద వెంకటేశ్వరరావు స్మారక భవనం, శ్రీ యార్లగడ్డ వెంకన్న చౌదరి వృత్తిశిక్షణ మందిరాలను ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖామంత్రి శ్రీ కట్టూరి చంద్రమౌళి నేటి సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. సభకు అనేకమంది పురప్రముఖులు హాజరయ్యారు. ప్రార్థనా నృత్యంతో సభ ప్రారంభమైంది.

ఆహ్వానోపన్యాసంలో కేసరి విద్యాసంస్థ కార్యదర్శి శ్రీ బండి శ్రీహరిరావు నాయుడు పాఠశాల అభివృద్ధిని సమీక్షించి, టి. నగర్ కేసరి పాఠశాలల్లో మొత్తం 800 మంది విద్యార్థులు ఉన్నారని, పాఠశాలను ఇంకా విస్తరింప జేయాలని, కనీసం మరొక మూడు భవనాలైనా పాఠశాలకు కావాల్సి ఉన్నదని తెలియజేశారు. ఒక ప్రదర్శనశాల కూడా అవసరమన్నారు. ప్రజలనుండి విరాళాలు ఇప్పటికే స్వీకరించి ఉన్నామని, ఇక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహాయపడాలని కోరారు.

తరువాత మంత్రి శ్రీ చంద్రమౌళి సభికులకు కృతజ్ఞత తెలియజేసి ఇలా అన్నారు:

"భాషా ప్రాతిపదికమీద రాష్ట్రాలు విడిపోయి నప్పుడు ఆయా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వాలే బాధ్యతి వహించాల్సి ఉంటుంది. ప్రభుత్వ నియమాల వల్ల ఇతర రాష్ట్రాలలోని తన ప్రజలకు రాష్ట్రప్రభుత్వం సహాయం చేయలేకపోవచ్చు. అంతమాత్రాన ఆంధ్రులలో ఉత్సాహం లేదనటం పొరబాటు. "కేసరి పాఠశాలను తిరుపతి దేవస్థానానికి అనుబంధించాలని ఒక ఆలోచన వచ్చింది. దేవస్థానంవారు కూడా సుముఖంగానే ఉన్నారు. కాని సంఘాల రిజిస్ట్రేషను చట్టంక్రింద కేసరి విద్యాసంస్థను తిరుపతి దేవస్థానానికి ఇవ్వడానికి హక్కు లేదు. అయినా, వీలయినంతవరకు దేవస్థానమువారు ఈ సంస్థకు సహాయము చేసేటట్లు చూడడానికి ప్రయత్నిస్తాను."

తర్వాత క్రియురులు గోగినేని చినవెంకటేశ్వరరావు, యార్లగడ్డ వెంకన్న చౌదరి తమ కేసరి సంస్థకు సర్వవిధాలా చేయూతనివ్వగలమని చెప్పారు. అనంతరం విద్యార్థినుల వినోద ప్రదర్శనాలు జరిగాయి.

## పోలీసు కాల్పులలో ఒకరి మృతి

అహమ్మదాబాద్, అక్టోబర్ 3: నిన్న కైరా జిల్లా, ఖీల్ గ్రామంలో పోలీసు పార్టీపై దాడిచేసిన ముఠాపై పోలీసులు కాల్పులు సాగించగా ఒకడు మరణించాడు. ఇద్దరు గాయపడ్డారు.

కొందరిని అరెస్టు చేసేనిమిత్తము పోలీసులు గ్రామం వెళ్ళారట. ఈ పోలీసులపై కొంత మంది గ్రామీణులు దాడిచేశారు. మొదట హెచ్చరికగా పోలీసులు గాలిలో కాల్చారు. కాని ముఠావాళ్ళు వెనక్కిపోక పోలీసులపై దాడిజరుపగా పోలీసులు కాల్చారని ఇక్కడి కందిన వార్తలు తెల్పుతున్నవి.

## ఏలూరు ఉపాధ్యాయుల నిరసన వ్రతం

ఏలూరు, అక్టోబరు 3: జాలాపహరేశ్వర ప్రాథమిక పాఠశాల అనే పేరుతో నడుపబడినఇదివరలోపాఠశాలలో ముగ్గురుఉపాధ్యాయులు, ముగ్గురుఉపాధ్యాయినులు-శ్రీయుతులు కె. సుబ్రహ్మణ్యశర్మ, ఎస్. ఎఫ్. లారెన్సు, సి. హెచ్. ఎస్. రామచంద్రమూర్తి, శ్రీమతులు డిదీవనమ్మ, ఎస్. ఏసుమణి, కె. సుగుణమ్మలనువారలు పై పాఠశాలస్థానే నూతనంగా స్థాపింపబడిన పురపాలక సంఘం వారి పాఠశాలలో తిమ్మ ఉపాధ్యాయులుగా చేర్చుకొనలేదనిగత నెల 27 వ తేదీ సాయంకాలం నుంచి పురపాలక సంఘభవనానికి ఎదురుగా రోడ్డు ప్రక్క నకూర్చుని నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు. (స్వ. వి.)

## నెహ్రూతో సుకర్నో చందు

ఐక్యరాజ్య సమితి (న్యూయార్క్), అక్టోబరు 8: సమితి సర్వసభ్య సమావేశంలో శ్రీ నెహ్రూ ఉపన్యాసం పూర్తయిన తరువాత ఇండోనీషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో భారతప్రధాని కలసి విందారగించారు.

మైసూరు, అక్టోబరు 3: ఇక్కడికి 14 మైళ్లిలో బాలికిరి అనేచోట ప్రయాణీకుల బస్సు మీదుగాబోయి 14 ఏళ్ల లోపు ముగ్గురుపిల్లలు. ఒకస్త్రీ చనిపోయారు. దారి పోతున్న నలుగురు గాయపడ్డారు. వాళ్లందరినీ మైసూరు ఆస్పత్రిలో చేర్చారు.

## హర్షధ్వానాల కోలాహలం

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 8: "ప్రచ్ఛన్న యుద్ధంవైపు మొగ్గకుండా, సమితిని పూర్వపుదౌన్నత్యానికి తీసుకురాగల ఉపన్యాసం"- అని ఐక్యరాజ్య సమితిలో భారతప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగాన్ని అంతా వేనోళ్ల కీర్తించారు.

"అంతా విజయులై, ఒక్కరు కూడా పరాజయం పొందనిదే నిజమైన విజయోత్సవం" అనే బుద్ధిభగవానుని సందేశాన్ని శ్రీ నెహ్రూ పేర్కొంటూ ఐక్యరాజ్యసమితి "శాంతిసాధనం పరికరం" అన్నారు.

శ్రీ నెహ్రూ ఉపన్యాసవేదికపద్దకు వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు సమితిలోని సభ్యులంతా చేసిన హర్షనినాదాలతో సభ యావత్తు మార్మోగింది. ఆయన ఉపన్యాసం పూర్తయే సమయానికి 20 సార్లు మించి సభ్యులు హర్షధ్వానాలుచేశారు. అయితే ఈ హర్షధ్వానాలతీరును బట్టిచూస్తే ఏ ఏ వర్గాలను శ్రీ నెహ్రూ కలపాలని ప్రయత్నిస్తున్నారో, ఆ వర్గాలు ఖచ్చితంగా అట్లాగే ఉన్నవని స్పష్టమౌతుంది.

## ఐక్యతో చర్చలు: కృశ్చేవ్ పరతు

(1 వ పేజీ తరువాయి)

బలపరుస్తూ వున్నది. శాంతిని పదిలం చెయ్యడానికి, వివిధ రాజ్యాల మధ్య విభేదాలను తొలగించడానికి అనువైన అంతర్జాతీయ పరిస్థితి ఇటువంటి సమావేశంవల్ల నే కలగలదని కూడా రష్యా చెబుతూవున్నది.

"కిత్రంసారి అధినాయక సమావేశం జరుగనున్న తరుణంలో రష్యాకు విశ్వాసమే పోయే పరిస్థితులు కల్పించబడినవి. అమెరికా జరిగించిన దురాక్రమణచర్యలే ఇందుకు కారణం. అమెరికా సోవియెట్ ప్రాంతంలోనికి గూఢచారి విమానాన్ని (యు-2 విమానం) పంపడంతో అంతా ఉల్టాసీదా అయినది."

"సోవియట్ సరిహద్దులను అతిక్రమించిన ఆర్. బి. 47 విమాన ఉదంతమేమి, ఇతర చర్యలేమి, అన్నీ అమెరికా విధానం లోనివే"నని అమెరికా అధ్యక్షుడు, విదేశాంగ మంత్రి ధృవపరుస్తున్నారు" అని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

"ఈ విధానాలను అమెరికా ప్రభుత్వంకాని, అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ కాని విడిచిపెట్టవానికి ఇష్టపడరు" అని ఆయన అన్నారు.

జాతీయ సర్వసత్తా ప్రతిపత్తి సిద్ధాంతాన్ని, అంతర్జాతీయన్యాయాన్ని ఈ విధానం ఉల్లంఘిస్తున్నదని సోవియెట్ ప్రధాని అన్నారు.

ఈ చర్యలకు అమెరికా రష్యాకు పరిహారం ఏమీ ఇవ్వలేదన్నారు.

శ్రీ కృశ్చేవ్ ఇంకా ఇలా అన్నారు: "ఈ పనులవల్ల రష్యాతో హృదయపూర్వకమైన సంప్రదింపులు జరపటానికి కూడా వీల్లేనిపరిస్థితుల్లో అమెరికా పడిపోయింది.

"ఈ విధానంవల్లనే ప్రయోజనాత్మకమైన ఫలితాలు సాధించేటందుకు సోవియట్ ప్రధానితో సంప్రదించలేని పరిస్థితిలో అమెరికా అధ్యక్షుడుకూడా పడ్డారు.

"ఇలాంటివిధానాలు అవలంబిస్తూన్న పక్షం (అమెరికా) సంప్రదింపులకు నిబంధనలు కూడా పెడుతూన్నది.

"ఈ పనివల్ల, పరస్పర ప్రయోజనాలప్రాతిపదిక మీద సంప్రదింపులద్వారా సీసలైన పరిష్కార మార్గం కనుగొనేందుకు అమెరికా ఇష్టపడటంలేదని తెలిసిపోతున్నది.

"ఇతర రాజ్యాలను కూడా గణనలోకి తీసుకోవాలని, అగ్రరాజ్యాల మధ్య ఉన్న తీవ్రతను తగ్గించాలని అమెరికా అభిప్రాయం కాదని కూడా తెలిసిపోతూన్నది.

"సమితిలో అమెరికా అధ్యక్షుడు ఉపన్యాసంచేస్తుండేటప్పుడు, తటస్థ దేశాలకు జవాబు చెప్పేటప్పుడేమి, అమెరికా-రష్యా మధ్య జరిపిన ఆర్. బి-47 విమానం గురించిన ప్రసక్తిని తీసుకరాలేదు. కాని, సోవియట్ భూభాగంమీద ఎగిరిన యు-2 విమానం సంగతి దాచిపేశారు.

"ఇలాంటి విధానాలు అవలంబిస్తూన్న అమెరికా ప్రభుత్వం తనకు, రష్యాకు మధ్యనున్న పరిస్థితిని (సంబంధాలను) చక్కబరచాలని ఆశిస్తున్నామని ప్రకటించినంతమాత్రాన సర్వసత్తాక్రతిపత్తి సిద్ధాంతాన్ని గౌరవించే దేశం, ఆత్మగౌరవంకల ప్రభుత్వం అ ప్రకటనలకు మోసపోదు."

తరువాత శ్రీ కృశ్చేవ్ అమెరికా నిరాయుధీకరణ విధానాన్ని విమర్శించారు. అంతర్జాతీయ పర్యవేక్షణ విధానాన్ని కూడా ఆయన విమర్శించారు.

రష్యా అమెరికా మధ్య ఎంతతీవ్రత ఉన్నప్పటికీ, తమ స్వవిషయాలను మర్చిపోయి, ప్రపంచ భవితవ్యం గురించి బాధ్యతవహించే ప్రముఖ నాయకులు కృషిచేస్తే, పరిస్థితి చక్కబడుతుందని ఆయన స్పష్టపరిచారు.

శ్రీ కృశ్చేవ్ ఇలా అన్నారు:

"రష్యా, అమెరికాల మధ్య ప్రస్తుతంఉన్న చెడ్డతనం పోగలదనే సోవియట్ ప్రభుత్వం నమ్ముతున్నది. కానీ, చెడిపోయిన సంబంధాలను నిష్పాక్షికంగా పరిశీలించాలి. ఆ పరిశీలనలో రష్యాను కవ్వించడానికి అమెరికా దురాక్రమణచర్యలు ఇంతవరకు జరిసిందని స్పష్టపడాలి.

## అధినేతల సమావేశం

### జనవరిలో జరగాలని కృశ్చేవ్: సాధ్యంగాదని మాక్మిలన్

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 4: వచ్చే సంవత్సరారంభంలో అధినేతల సమావేశం ఏర్పాటుకుగల అవకాశాల గురించి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్, శ్రీ నికితా కృశ్చేవ్‌లు చర్చించారని ఇక్కడి భావిస్తున్నారు.

కొత్తగా ఎన్నికయ్యే అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నుండి బాధ్యతలు స్వీకరించగానే-అంటే వచ్చే సంవత్సరం జనవరిలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చునని శ్రీ కృశ్చేవ్ శ్రీ మాక్మిలన్‌కు సూచించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

కానీ అమెరికా పరిపాలనలో మార్పులు జరిగిన తక్షణమే ఈ సమావేశాన్ని ఏర్పాటుచేస్తే, అది చాలా తొందరపడి చేసినట్లు అవుతుందని శ్రీ మాక్మిలన్ జవాబు చెప్పారట.

ఈ వారంలోనే శ్రీ కృశ్చేవ్, శ్రీ మాక్మిలన్ రెండవసారిగా కలుసుకోవచ్చునని, అప్పుడు ఉభయులు కలసి తిరిగి శీఘ్రాగ్ర సమావేశం ఏర్పాటు విషయం గురించి చర్చించవచ్చునని తెలుస్తున్నది.

## పాంతీయ ప్రావిడెంటు ఫండ్ కమిషనర్

మద్రాసు, అక్టోబరు 3: ప్రాంతీయ ప్రావిడెంటు ఫండు కమిషనర్ శ్రీ జె. సుబ్బుస్వామి ఐ. ఎ. ఎస్. కు అక్టోబర్ 3వ తేదీనుండి ఒక నెల శెలవు మంజూరు చేశారు.

అసిస్టెంటు ప్రావిడెంటు కమిషనర్ శ్రీ యం. బి. ఎస్. చౌదరి బి. ఎ. (ఆనర్సు)ను శ్రీ సుబ్బుస్వామి స్థానే ప్రాంతీయ ప్రావిడెంటుఫండు కమిషనరుగా ప్రమోటు చేశారు.

## నెహ్రూ ప్రసంగం అమోఘం

### కృశ్చేవ్ వ్యాఖ్య

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 4: సమితి మధ్యాహ్న సమావేశానంతరం బయటికి వచ్చిన శ్రీ కృశ్చేవ్‌ను కొందరు: "మీ విధానాలకు శ్రీ నెహ్రూ ఉపన్యాసం సన్నిహితంగా ఉన్నదనే భావిస్తున్నారా?" అని ప్రశ్నించారు. అందుకు శ్రీ కృశ్చేవ్:

"ఎప్పుడూ సన్నిహితంగానే ఉన్నది. మా అభిప్రాయాలు దాదాపు ఒకటే" అని జవాబిచ్చారు.

ఇంతకు పూర్వం శ్రీ నెహ్రూ ప్రసంగాన్ని శ్రీ కృశ్చేవ్ మెచ్చుకున్నారు.

"శ్రీ నెహ్రూ ఉపన్యాసం బావుంది—అమోఘంగాఉంది" అని ఆయన అన్నారు.

## కామన్వెలురాజ్యాల మౌనం

సమితి సర్వసభ్య సమావేశంలో శ్రీ నెహ్రూచేసిన ప్రసంగం మీద వ్యాఖ్యానించడానికి కామన్వెల్తు ప్రతినిధులు నిరాకరించారు. కామన్వెల్తులోని సభ్యదేశాల విధానాలపై ఒక రొకరి అభిప్రాయాలను బహిరంగంగా ప్రకటించుకోవటం సాంప్రదాయ విరుద్ధం అని అన్నారు.

శ్రీ నెహ్రూ ఉపన్యాసంలో అతి ముఖ్యమైన విషయాలుఉన్నవని, అందుచేత వాటిని జాగ్రత్తగా పరిశీలించటానికి కొంత కాలవ్యవధి కావాలని ఇతర ప్రతినిధులు అన్నారు.

## భారతీయులకు గర్వకారణం నెహ్రూ

### అమెరికన్ మహిళ జోహార్లు

సమితి కార్యాలయం, న్యూయార్క్, అక్టోబరు 4: శ్రీ నెహ్రూ ప్రసంగం అనేక విధాలుగా విశిష్టమైనదిగాను చరిత్రాత్మకమైనదిగాను ఉండితీరవలసినదే చీలిపోయిన సమితి సంస్థకు మార్గదర్శకంగా ఉన్నట్లు ఇక్కడి భావిస్తున్నారు.

భారతీ ప్రధా- ప్రసంగం పూర్తి కావటంతోనే ముక్కు, మొఖం ఎరుగని ఎవరో ఒక అమెరికన్ మహిళ భారత ప్రెస్ ట్రస్టుకు టెలిఫోన్ చేసి, అలాంటి ప్రధానమంత్రి భారతీయులకు ఎంతటి గర్వకారణమో, ఏభారతీయుణ్ణి అయినా కలుసుకొని చెప్పాలని ఉవ్విళ్లూరి పోయినట్లు చెప్పారు. టెలివిజన్ మీద ఆయన మూర్తిని దర్శించి ఆయన ప్రసంగాన్ని వినగలినంతకు తీపి మావవురాలిగా తాసుగూడా ఎంతో గర్వపడ్డానన్నారు.

అయినా కూడా ఆయన ప్రసంగం యొక్క ప్రభావాన్ని నిజంగా అందనా వేయటానికి ఇక్కడిప్రతినిధులకు కొంత కాలం పడుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.

తన ప్రసంగం ముగిసిన తరువాత జోర్డాన్ రాజు హుస్సేన్ మాట్లాడుతూ ఉండే సమయంలో సభాధ్యక్షస్థానంనుంచి నిష్క్రమించిన సోవియట్ ప్రధాని, శ్రీ నెహ్రూతో వేదికను పంచుకోవటంతోనే మళ్లీ వచ్చి కూర్చున్నారు.

ప్రత్యేకించి శ్రీ నెహ్రూ ప్రసంగాన్ని వినటంకోసం అధ్యక్షుడు టిటోతో సమితి భవనానికి వచ్చారు.

శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ ఉండగా ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ మెండిస్, బిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌తో కొంతసేపు ఏదో చర్చిస్తూ కూర్చున్నారు.

ప్రపంచవ్యాప్తం, అంతర్జాతీయ దక్షతానిధి సమావేశాల్లో పాల్గొనటం కోసం వాషింగ్టన్ వచ్చిన పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మద్ షోయాబ్ న్యూయార్కు వచ్చి శ్రీ నెహ్రూ ప్రసంగం వినటానికి నిన్న సమితికి హాజరైనారు.

నిరాయుధీకరణగురించి, అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్నిగురించి శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేసినప్పుడు సభలో అనేకసార్లు హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

శ్రీ నెహ్రూ ప్రసంగంలో కాంగో ప్రస్తావ వచ్చినప్పుడల్లా శ్రీ కృశ్చేవ్ తదితర కమ్యూనిస్టు ప్రతినిధులు చిప్పట్లు కొట్టారు.

## దగ్గు తెరలు

తన 55 నిముషాల ప్రసంగం మొదటి భాగంలో భారతప్రధాని శ్రీ నెహ్రూకు చాలాసార్లు దగ్గువచ్చింది. ఉద్రిక్తతలో వచ్చిన దగ్గుతెరల నివారణకు ఆయన ఒక గుక్కెడు మంచినీళ్లయినా పుచ్చుకోలేదు.

## లేఖలు:

## లఘు పరిశ్రమలకు ముడిపదార్థాల లోటు

ఆర్యా, రెండు నెలలుగా తమకు దుక్క ఇనుము, బొగ్గు సప్లయి కానందున ఉత్పత్తిని తగ్గించడం లేదా కార్ఖానాలను మూసివేయడం, తద్వారా పొద్దు సప్లానికి గురికావలసిన పరిస్థితులు ఏర్పడినట్లు రాష్ట్రంలోని పెక్కుమంది లఘు పారిశ్రామికులనుంచి మా సంస్థకు ఫిర్యాదులు వస్తున్నవి. ఆంధ్రప్రదేశ్‌లోని పెక్కు పరిశ్రమలు ఈ ముడిపదార్థాల మీద ఆధారపడి వున్నవి. ఇది పంపిణీకి ఎప్పుడు అందుబాటు కాగలదో డిస్ట్రిబ్యూటర్లకు తర్తమానంలేదు. ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకుంటే మినహా ఆంధ్రప్రదేశ్‌లోని లఘు పరిశ్రమలు క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనక తప్పదు.

రాష్ట్రంలోని గిరాకీనిబట్టి ముందుగానే సప్లయినను నిర్ధారణ చేసుకొని వుంటే ఇలాంటి పరిస్థితి ఏర్పడి వుండేది కాదు. మన రాష్ట్రానికి ఈ ముడిపదార్థాల సప్లయిలో ఎప్పటికప్పుడు రవాణా ఇబ్బందులు, రాకపోకలలో వచ్చే మార్పులు ఇందుకు సంబంధించిన అధికారుల పంజాయిషీకి చక్కని సాక్షిగా దొరుకుతున్నవి. ఏమైనప్పటికి చాలా కాలంగా ఈ సమస్య పరిష్కారం కాకుండావుంది: వెంటనే ఈముడిపదార్థాల సప్లయికి ఏర్పాట్లు చేయాలని మా సంఘంవారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసివున్నారు.

—కె. వి. పద్మనాభరావు,
(కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, హైద్రాబాదు)

* * *

## కుష్ఠునివారణకు ఆయుర్వేద రీతి

ఆర్యా, కుష్ఠువ్యాధి తక్కినవ్యాధులవలెగాక, మిక్కిలి భయంకరమైనది. ఇది సాంక్రమికవ్యాధి. అంటే ఒకరి నుంచి మరొకరికి అంటుకొనువ్యాధి అని ఆయుర్వేద శాస్త్రజ్ఞులును, అలోపతి శాస్త్రవేత్తలునూ కూడా ఏకాభిప్రాయమునకు వచ్చినారు. అందువలన రోగిని సంఘమునుండి వేరుచేయుట ప్రథమ కర్తవ్యమైయున్నది. అందుచేత ప్రత్యేకముగా వారికి ఆశ్రమములు కావలెను. కుష్ఠువ్యాధి సాంక్రమిక మేగాని వంశపారంపర్యముగా వచ్చునది కాదని అలోపతి వైద్యుల అభిప్రాయం. అది సరికాదు. సుమారు 4 వేల సంవత్సరాల క్రిందటనే చరకాది ఆయుర్వేద గ్రంథములందు, ఇది వంశానుగతముగా వచ్చువ్యాధియని త్రికాలజ్ఞులగు మహాఋషులు చెప్పివున్నారు.

ఆయుర్వేద శాస్త్రరీత్యా, యీవ్యాధి రెండువిధములుగా చెప్పబడెను. అందు, మహాకుష్ఠములు 7 రకములుగను, క్షుద్రకుష్ఠములు 11 రకములుగను, మొత్తం 18 రకములుగా కుష్ఠువ్యాధి వుండునని చెప్పినారు. ఇందులో వాతదోష ప్రాధాన్యతగల జానియందును, గరుకు దనము, ఆరుదల, నూదులతో పొడిచినట్లుగా పొట్టుగట్టుట, వేళ్లు ముడుచుకొని పోవుట, వాటి సహజక్రియలు దప్పుట, తీయదనము, కఠినత్వము, నల్లగాగాని, నలుపుఎరుపు కలిసిన రంగుగాగాని యుండుట వ్రణములు బయలుదేరుట, వాపు యీ లక్షణములు కలిగియుండును. పిత్త ప్రాధాన్యతగల దానియందు, మంట, ఎరుపు (శరీరమునందు యెర్రని మచ్చలు గలుగుట, దీనుకంపు గొట్టుట, వేళ్లు ఊడిపోవుట, అసహ్యాకారమగు వాసనగొట్టుట, వ్రణములు క్షీణముగా పక్వమై, పసులుట మొదలగు లక్షణములు కల్గును. కఫ ప్రధానమైన దానియందు చల్లదనము, తెల్లని మచ్చలు, దురద, కఠినత్వము, ఉబ్బుట, బరువుగా నుండుట, చీముస్రవించుట, పురుగులు పట్టుట, మొదలగు లక్షణములు కలుగును. ఈ వ్యాధిగల ప్రదేశమున రోమములుండుట అరుదు. మరియు, ఈ వ్యాధిగలవారిలో చాలామందికి, ఉచ్ఛ్వాస, నిశ్వాసములలో కొంత అవరోధం కలుగును.

ఈ భయంకర వ్యాధికి చికిత్స రెండు విధములుగానున్న

# కాంగో కల్లోలానికి మూలం హామర్షెల్డే మళ్ళీ క్రుశ్చేవ్ దాడి

## సమితి కార్యదర్శిపదవినుంచి మర్యాదగా తప్పుకోవాలని రష్యా ప్రధాని హెచ్చరిక

సమితి కార్యాలయం, అక్టోబర్ 3: సామ్యవాద దేశాల విషయంలో సమితి కార్యదర్శి ఎప్పుడూ పక్షపాత బుద్ధితోనే వ్యవహరిస్తూ వచ్చారని విమర్శిస్తూ సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్, శ్రీ హామర్ షెల్డ్‌పై నేడు మళ్ళీ దాడి చేశారు.

సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయాలు చేసినా లేదా భద్రతామండలి నిర్ణయాలుచేసినా వాటిని అన్నిటినీ మూతికరించి అమలుజరుపుతున్నది ఒక్క ఒక వ్యక్తి అని ఆయన అన్నారు.

కాంగో విషయంలో ఆయన మహాదారుణంగా వ్యవహరించి ఉన్నారంటూ అక్కడి పరిస్థితి ఒక్కసారి భగ్నమనటానికి ఆయన దర్పలే కారణమని సోవియట్ ప్రధాని చెప్పారు.

సమితి కార్యవర్గము, భద్రతామండలి మరోవిధంగా వ్యవస్థీకరించబడి ఉన్నట్లయితే కాంగోలో అంతటి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడి ఉండేదికాదన్నారు.

"సమితి కార్యవర్గం ఇంకోవిధంగా ఉండిఉంటే అక్కడ అధికారాన్ని తిరిగి చేజిక్కించుకోటానికి సామ్రాజ్యవాదులు ఇట్లా తెగబడి ఉండేవారు కాదు. వారావిధంగా గనుక చేసిఉంటే సమితిపై న్యాయం వారిని గెంటివేయటం మాత్రమే కాకుండా, కాంగో ప్రజలు చట్టసమ్మతంగా ఎన్నుకొనిఉన్న ప్రభుత్వము, పార్లమెంటు మామూలుగా పని చేయటానికి అనువైన పరిస్థితులు కల్పించి ఉండేది." అని ఆయన స్పష్టం చేశారు.

శ్రీ హామర్ షెల్డ్ స్థానే సమితిలో ప్రాచ్య, పాశ్చాత్య, తటస్థ వర్గాలతో కూడిన త్రిసభ్య కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ క్రుశ్చేవ్ లోగడ సూచించి ఉన్నారు. తమ సూచనను, ఎవరూ ఆపార్థం చేసుకోకుండా, శ్రీ హామర్ షెల్డ్‌ను తాము నమ్మేదిలేదని మరోకపారి స్పష్టం చేయగోరుతున్నానని శ్రీ క్రుశ్చేవ్ చెప్పారు. తాము ఆయనను నమ్మేదిలేమన్నారు.

### రాజీనామా చేయకపోతే....

సంతోషంగా రాజీనామా చేయటానికి ఆయన స్వయంగా తగినంత ధైర్యాన్ని సమకూర్చుకోలేకపోతే, ప్రస్తుత పరిస్థితిదృష్ట్యా మేమే తగు నిర్ణయాలు తీసుకుంటాము.

ప్రాథమిక న్యాయాన్ని గూడా త్రోసిరాజన్న ఒక వ్యక్తికి సమితి కార్యదర్శిలాంటి ఉన్నత పదవిలో ఉండటం ఉచితంకాదు.

శ్రీ హామర్ షెల్డ్ స్థానంలో ఆయనకంటె యోగ్యుడైన ఇంకో వ్యక్తిని నియమించాలని కొందరు చెపుతారు. కాని ఎలాంటి కార్యదర్శి అయినా గూడా ఈ ప్రాచ్య, పాశ్చాత్య, తటస్థ వర్గాలు మూడింటికీ ప్రాతినిధ్యం వహించలేడు.

సమితి చేస్తున్న పనిలోను, సర్వసభ్య సమావేశము, భద్రతామండలి, కార్యదర్శి చేస్తున్న పనిలోను ఎంతకూ పాక్షిక ధోరణే కనిపిస్తున్నది. అమెరికా నాయకత్వంలోని ఒక వర్గం దేశాలకే అక్కడ పలుకుబడి ఉంది" అని ఆయన తెలియజేశారు.

### రష్యా, అమెరికాలు సమఉజ్జీలు

ప్రస్తుత పరిస్థితిని ప్రస్తావించి, అత్యంత శక్తివంతమైన సోవియట్ యూనియన్ అమెరికాలు నేడు సమఉజ్జీలుగా ఉన్నాయనీ, ఇతర సామ్యవాద దేశాలను, మాజీ వలసదేశాలను గూడా తీసుకుంటే న్యాయము, సర్వము కూడా మేకుండా, బలముగూడా శాంతికాముక దేశాలపక్షానే ఉన్నదని సోవియట్ ప్రధాని అన్నారు.

ఈ విషయాన్ని గనుక గమనించకపోతే సమితి నిశ్చయంగా పనిచేయలేదన్నారు. తన ప్రధాన కర్తవ్యమైన శాంతిరక్షణను సమితి నిర్వహించలేదు కాబట్టి నిజానికి అది తన ప్రాధాన్యాన్ని కోల్పోయిందన్నారు.

### చైనాకు ప్రవేశం ఇవ్వాలి

తరువాత సమితిలో కమ్యూనిస్టు చైనా సభ్యత్వసమస్యను ప్రస్తావించి సమితిలో చైనాకు ప్రవేశాన్ని నిషేధించిన అన్యాయాన్ని కనీసం ఇప్పుడైనా సవరించాలని శ్రీ క్రుశ్చేవ్ హెచ్చరించారు. చైనాలేకుండా, నిరాయుధీకరణగాని, సమితి మామూలుగా పనిచేయటంగాని సాధ్యంకాదని ఆయన స్పష్టంచేశారు.

సమితికి త్రిసభ్య కార్యవర్గం ఏర్పాటు కావాలన్న తన ప్రతిపాదనను పునరుద్ఘాటిస్తూ, దీనివల్ల సమితి ధ్వంసమై పోతుందని అవతలివారు అంటున్నారనీ, కాని అలాంటిదేదీ జరుగదనీ సోవియట్ ప్రధాని విశదంచేశారు. న్యాయసమ్మతమైన తమ కోరిక ఇవాళ కాకపోతే రేపైనా సఫలం కాక తప్పదన్నారు. మన స్వదేశాల శ్రేయస్సును సమితి కాపాడాలన్న విషయాన్ని ప్రపంచ దేశాలన్నీ త్వరలో గుర్తిస్తాయన్నారు.

### అస్త్ర విధ్వంసం ఒక్కటే శాంతికి మార్గం

నిరాయుధీకరణపై అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ శ్రీ మాక్మిలన్‌లు చేసిన ప్రకటనలను ప్రస్తావించి "ఆయుధాలపై అజమాయిషీ ఉండాలని వారు ప్రతిపాదించటంలో అర్థం ఏమిటి?" అని శ్రీ క్రుశ్చేవ్ ప్రశ్నించారు.

ఆయుధాలపై అజమాయిషీ అంటే ముందుగూడా ఆయుధాలు ఉంచుకోవాలన్న అవసరాన్ని గుర్తించటమే అవుతుంది. ఆయుధాలు ఉంచుకొని బలాధికృతత దృష్టితో వ్యవహరించేవారు క్లిష్టసమయంలో తమ అస్త్రాలను ఉపయోగించవలసిందే లేనిదీ చర్చించటానికి భద్రతామండలిని అడిగారు. సర్వసభ్య సమావేశాన్నిగూడా పిలవరు. ఈ పనే గనుక జరిగేటట్లయితే ఆ తరువాత ఎలాగూ యుద్ధం ప్రజ్వరిల్లుతుంది కాబట్టి ఏ సభగూడా సమావేశంకాదు. యీ కారణంచేత మానవజాతి నిర్మూలనకు ఉపకరణాలైన అస్త్రాలను ధ్వంసం చేసినప్పుడే శాంతికి హామీ ఉంటుంది" అని ఆయన విశదం చేశారు.

### క్రుశ్చేవ్ ఐక్‌లను గదిలోపెట్టి తాళంవేస్తే లాభంలేదు

"క్రుశ్చేవ్‌ను, ఐసెన్‌హోవర్‌ను ఒక గదిలోపెట్టి తాళంవేసి, నిరాయుధీకరణకు అంగీకరించేవరకు వారిని అందులోనే ఉంచాలని కొందరు చెపుతున్నారు. మేమక్కడ ఎంతకాలమైనా కూర్చోవచ్చు. కాని ఒక ఒప్పందానికి రావాలన్న ఆకాంక్ష అధ్యక్షునిలోను, ఆయనను పనుకవేసుకొని వచ్చే వర్గాలలోను లేనప్పుడు ఏ విధమైన ప్రయోజనంగానీ ఉండదు" అని సోవియట్ ప్రధాని స్పష్టంచేశారు.

# మంగళగిరి ఫిర్కా వర్జీనియా పొగాకు

## ప్రభుత్వం కొనాలని రైతులసభ విజ్ఞప్తి

మంగళగిరి, అక్టోబరు 4: మంగళగిరి ఫిర్కావర్జీనియా పొగాకు ఉత్పత్తిదారులసభ శ్రీ పొసాని ప్రకాశరావు అధ్యక్షతన అక్టోబరు 22 వ తేదీన దేవాలయం వద్ద జరిగింది. చుట్టుపట్ల గ్రామాల రైతులు పెక్కుమంది ఈ సభలో పాల్గొన్నారు.

శ్రీ గద్దెర తిత్యయ్య ఈ సభలో ప్రసంగిస్తూ ఈ ఫిర్కాలో ఈ ఏడాది 150 లక్షల రూపాయలు ఖరీదు చేసే పొగాకు పండించబడిందని, కృష్ణబడ్డున పల్లపు ప్రాంతాలలోని పంటసాలీనా దెబ్బతిని పోతున్నదని, వరదనీరు రాకుండా నివారించడానికిగాను దక్షిణాన వైకుంఠపురంనుంచి సీతానగరంవరకు ఏటిగట్టు వేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని చెప్పారు.

గుంటూరుజిల్లా పొగాకు బ్రిటన్‌కు, తదితర దేశాలకు ఎగుమతి అవుతున్నదని ప్రభుత్వం ప్రభుత్వ వ్యాపార సంస్థను నెలకొల్పి వర్జీనియా పొగాకును విడుదల చేస్తున్నదని, అందువల్ల ఈ ఫిర్కా హెచ్చుగా నిల్వవున్న వర్జీనియా పొగాకును కూడా ప్రభుత్వం ఖరీదుచేసి విదేశాలలో విడుదలకు మార్గాలు కనుగొనాలని విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంలోనే ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్ళడానికిగాను శ్రీ గద్దెర తిత్యయ్య నాయకత్వాన ఒక ఉపసంఘాన్ని కూడా నియమించారు. (స్వ. వి.)

## 'అంగ్రేజీ హటో' వుద్యమం

హైదరాబాద్, అక్టోబర్ 3: 'అంగ్రేజీ హటో' సమితి కార్యవర్గము అక్టోబరు 8వ తేదీన ఇక్కడ సమావేశమవుతుందని నేడు ప్రకటించారు.

డా॥ రాంమనోహర్ లోహియా ఈ సమావేశానికి హాజరై 'అంగ్రేజీ హటో వుద్యమం' గతిని సమీక్షించి భవిష్యత్ కార్యక్రమం నిర్ణయిస్తారు.

# సహజీవనమో-సర్వనాశనమో

(3 వ పేజీ తరువాయి)

గానే ఉంది. సమితి వీటిని నిర్మూలించాలి. శాంతి సాధించటమే సమితి ముఖ్యాశయం. నేను న్యూయార్కులో ఉన్నాను. సర్వాంగ సుందరమై సర్వ సాంకేతిక విజ్ఞానానికి ఆలవాలమై సర్వ భోగభాగ్యాలకు నిలయమైన ఈ న్యూయార్కు పట్టణంలో ఉన్నా నాహృదయానికి సంతోషంలేదు. నాకు నాదేశంలోని కుగ్రామాలు జ్ఞాపకం వొస్తున్నాయి. వాటిని మేము బాగుచేసుకోవాలి. మాకు ఏ దేశంతోనూ పోటీ చేయాలనే ఉద్దేశ్యం లేదు. కాని మా అభ్యుదయానికి మేము నిర్మాణాత్మకంగా కృషి చేయాలి. అలా కృషి చేయాలంటే శాంతి కావాలి. ఏదీ శాంతి. శాంతి అనేది లేకపోతే మా ఆశలన్నీ అడియాసలౌతాయి. మా కలలు కల్లలౌతాయి. మా కార్యక్రమాలు బుడిదలో ప్రతిఫలిస్తాయి.

అందువల్ల యుద్ధంలేని ప్రపంచాన్ని సమితి నిర్మించాలని మా ఆకాంక్ష. యుద్ధంలేని ప్రపంచమంటే యుద్ధాన్ని నిరోధించటం అనే అర్థం తీసుకోకండి. యుద్ధ సర్వలకు వ్యతిరేకంగా యుద్ధ సర్వలం సాగిస్తూ యుద్ధంమీద నిఘా పెట్టినందువల్ల ప్రయోజనంలేదు. యుద్ధ కారణాలను తొలగించాలని మా ఆకాంక్ష. ప్రపంచ రాజ్యాల ప్రపంచప్రజల సహకార సిద్ధాంతాలతో సవ ప్రపంచ నిర్మాణం జరుగాలి' అన్నారు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ.

### నిరాయుధీకరణ సమస్య

ప్రపంచంలో యుద్ధనివారణ సాధకాలలో నిరాయుధీకరణ ఒకటి. అయితే మిగిలిన అన్ని సాధనాలకన్నా ఇది అత్యంత ముఖ్యమైనది.

నిరాయుధీకరణను గురించి కొంతవరకూ చర్చలు జరిగాయి. కొంత పురోభివృద్ధి జరిగింది. అయితే ఈ పురోభివృద్ధితో పాటే మారణాయుధాల పురోభివృద్ధికూడా సాగుతున్నది. ఇంతకన్నా మహత్తర మారణహోమానికను వైన ఆయుధాల కొరకు పరుగులు తీస్తున్నది మనవిజ్ఞానం.

ప్రపంచంలో అనేకజాతులున్నాయి అనేక దేశాలుఉన్నాయి. ప్రతి దేశానికీ శాంతికావాలి. తమతమ ప్రజల అభివృద్ధి కావాలి. కాని ఆయాదేశాలు ఈ ప్రధాన సమస్యపై కేంద్రీకరించటంలేదు ప్రతివారికీ రెండోవారినిచూస్తే భయం. ఒకరంటే ఒకరికి నమ్మకంలేదు.

పైవిభ్రాంతులోనే యుద్ధబీజాలు ఉద్భవిస్తాయి. ఇదొక బృహత్సమస్య. నేడు ప్రపంచాన్ని భయవిద్వేషమేఘాలు క్రమ్ముకున్నాయి. శాస్త్రీయ విజ్ఞానమూ, సాంకేతిక పరిశోధనాపురోభివృద్ధి ప్రపంచంలో ఆశాజ్యోతిని వెలిగించాయి. కాని అదేసమయంలో ప్రపంచాన్ని తుత్తునియలుగా నివారణకు బెదిరిస్తున్నాయి.

నిరాయుధీకరణ ప్రాముఖ్యత ఈ పరిస్థితిలో అసదృశమైనది. పరిస్థితి విషమిస్తే ప్రపంచంలోని మంచిఅంతా ఏకోన్ముఖంగా కృషిచేసినా ప్రమాదాన్ని నివారించలేని స్థితి ఏర్పడవచ్చు. నిరాయుధీకరణ అగ్రరాజ్యాల సమస్య మాత్రమే అనుకునే రోజులు పోయాయి అగ్రరాజ్యం కానీ, చిన్న రాజ్యం కానీ ప్రపంచంలోని అన్ని రాజ్యాలూ ఈ సమస్యపై సమానమైన బాధ్యతను ఎంచుకోవాలి. నిష్పాక్షికంగా, నిస్వార్థంగా అన్నిదేశాలు వ్యవహరించాలి.

అందువల్ల ఈ సమస్యను పరిష్కరించాల్సింది. ఐక్యరాజ్య సమితి మాత్రమే. అన్నిరకాల పరిష్కారాలను మనం ఆహ్వానించాలి. అయితే ఈ సందర్భమైన అన్ని విషయాలతోనూ సమితి సన్నిహిత సంబంధం ఉండాలి' అని శ్రీ నెహ్రూ అన్నారు.

### అణుశక్తి పరిశోధనలు

అణుశక్తి పరిశోధనల విషయంలో జినీవాలో చర్చలు జరిపిన సంఘం చాలా పురోగతిని సాధించింది. మరి కొద్ది కృషితో ఒక విధమైన అంగీకారం త్వరలో ఏర్పడుతుందని ఆశించవచ్చు. అయితే ఈ అంగీకారం వీలైనంత త్వరలో ఏర్పడటంఅవసరం. నిరాయుధీకరణ అంటే మానవాళిని మారణంచేసే పెద్దపెద్ద ఆయుధాల తయారీని ఆపటమే కాకుండా ఉన్న ఆయుధాలను కూడా ధ్వంసంచేయాలి. మామూలు ఆయుధాల మీదకూడా నిర్బంధాలు ప్రవేశపెట్టాలి.

నిరాయుధీకరణ, పర్యవేక్షక వ్యవస్థ అనేవి రెండు. ఇందులో ఏది ముందు, అనే సమస్య వుంది. నిరాయుధీకరణ లేకుండా పర్యవేక్షక వ్యవస్థ ఉండీ లాభంలేదు. పర్యవేక్షక వ్యవస్థ ఉండి నిరాయుధీకరణజరుగకపోతే ప్రయోజనం లేదు. ఈ రెండు పరిస్థితులు అకస్మాత్తు దాడులకు దారితీస్తాయి. ఈ ప్రమాదం నుండి ప్రపంచం రక్షింపబడాలి. అందుకొక టే మార్గముంది. నిరాయుధీకరణకు పర్యవేక్షక సంఘాలకూ సమాన ప్రాతినిధ్యం వుండాలి. ఈ రెండూ అవినాభావాలు అయినప్పుడే ప్రపంచ శాంతి ఏర్పడుతుంది. అంతేకాకుండా మా తాత్కాదాదులు జరుపకుండా దేశాలుఒప్పందం చేసుకోవాలి. అణుశక్తి ప్రయోగాలను అణ్వాయుధాలనూ నిషేధిస్తూ దేశాలు ఒప్పందం చేసుకొని ప్రపంచంలో భయోత్పాతాన్ని తగ్గించాలి. అప్పుడు సంఘటన మాత్రంగా అయినా ఆకస్మికదాడి జరుగదనే స్థైర్యం ప్రజలకుంటుంది. అయితే నిరాయుధీకరణ ఐక్యరాజ్య సమితి ముందున్న అత్యంత ప్రధాన సమస్య." అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అన్నారు. (స్వ. వి.)

# సమితి విచ్ఛిత్తే రష్యా ఉద్దేశ్యం

## జోర్డాన్ రాజు ఆరోపణ

సమితికార్యాలయం(న్యూయార్క్), అక్టోబర్ 4: సోవియట్ యూనియన్, సమితి విధ్వంసానికి పూనుకున్నదని జోర్డాన్ రాజు హుస్సేన్ ఆరోపించారు.

సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌పై సోవియట్ యూనియన్ చేస్తున్న దాడిచూస్తే వారికి అంతికంటె మరొక లక్ష్యం ఏదీఉన్నట్లు కనిపించటం లేదని సర్వసభ్య సమావేశంలో శ్రీ క్రుశ్చేవ్ ప్రసంగించిన తరువాతి మాటాడుతూ శ్రీ హుస్సేన్ పేర్కొన్నారు.

ఆల్జీరియా, పాలస్తీనా సమస్యలతో పాటు పశ్చిమ సియా పరిస్థితిని గూడా సమితి గమనించాలనీ, జోర్డాన్, అరబ్ రిపబ్లిక్‌ల మధ్య చెలరేగిన ఉద్రిక్తతను గురించి చర్చించాలనీ ఆయన కోరారు. "నేను మొదలకుండా ఊరుకోవటంవల్ల అరబ్ జాతిని యావత్తూ ధ్వంసం చేయగల ఒక పరిస్థితిని ప్రోత్సహించినట్లు అవుతుంది.

"మమ్ములను ధ్వంసంచేయటమే మా పొరుగ అరబ్ దేశంయొక్క ఆశయమని మేము విశ్వసించవలసి వస్తున్నది." అని జోర్డాన్ రాజు చెప్పారు.

# న్యూయార్కులో కమ్యూనిస్ట్ ప్రతినిధి వర్గాల మకాము

## గోముల్కా వివరణ

సమితి కార్యాలయం (న్యూయార్క్), అక్టోబరు 4: తాను ఇతర కమ్యూనిస్టు నాయకులు, న్యూయార్కులో ఎంతకాలం ఉండేదీ తమ మకాములు లాభించగల నిర్దిష్ట ఫలితాలమీద ఆధారపడి ఉంటుందని పోలిష్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ వ్లాడిస్లావ్ గోముల్కా నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఐక్యరాజ్యసమితి విలేఖరులసంఘం ఏర్పాటుచేసిన ఒక విందులో, 'మీరింకా ఇక్కడ ఎన్ని రోజులపాటు ఉండాలను కుంటున్నారు?' అన్న ప్రశ్నకు సమాధానంగా నాకు తెలియదు. ఈ సంస్థ పనిచేసే తీరునుబట్టి, నిరాయుధీకరణకు సంబంధించిన అవసరాలనుబట్టి అది ఆధారపడి ఉంటుంది." అని శ్రీ గోముల్కా చెప్పారు.

'మేమిక్కడ ఇంకా కొంతకాలం పాటు ఉండటంవల్ల, ఖచ్చితమైన ఫలితాలు సాధించటానికి దోహదం కలిగేటట్లయితే, మమ్మల్ని ఇంకా ఇతర ప్రతినిధివర్గాలను ఇక్కడినుంచి పోవలసినదిగా పత్తిడి చేయరనే అనుకుంటున్నాను. అయితే ఇంకా ఇక్కడ ఉండటంవల్ల ప్రయోజనలేదని మాకు తోచినప్పుడు, మేమిక్కడ ఇంకా ఉండటంలో అర్థంలేదు" అని పోలిష్ నాయకుడు విశదం చేశారు.

# ఒరిస్సాలో ఆహార పరిస్థితి

## ఆందోళన అక్కర్లేదని మంత్రి హామీ

కటక్, అక్టోబర్ 3: "ఇటీవలి వరదలమూలంగా రాష్ట్రంలోని వరి పంటలకు అమితనష్టము సంభవించినా ఒరిస్సాలో ఈసంవత్సరము ఆహార పరిస్థితి విషయమై ఆందోళన పడవలసిన కారణములేదు" అని ఒరిస్సా సరఫరాల మంత్రి శ్రీ నీలమణిరావుగ్రేడ్ నేడిక్కడ చెప్పారు.

"38 వేల టన్నుల బియ్యము ప్రభుత్వం నిల్వచేసింది. ఈబియ్యము వచ్చే పంట పూర్తు కొలువరకు సరిపడుతవి. వచ్చేసంవత్సరపు ఆహార పరిస్థితి విషయమై ఆందోళనగావున్నది" అన్నారు.

# అనంతరామన్ సంఘం సిఫారసులు

## గుడివాడ జనసంఘం నిరసన

గుడివాడ, అక్టోబరు 3: గుడివాడ పట్టణ జనసంఘ మండలి శ్రీ చల్లగుళ్ల సత్యనారాయణచౌదరి అధ్యక్షతన సమావేశమై అనంతరామన్ కమిటీ సిఫారసులు ఖండిస్తూ, సిఫార్సుల ప్రకారం అదనపు శిస్తులను త్రోసివేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. గుడివాడ పట్టణ జనసంఘ పార్టీ తరఫున "శ్రీ ముఖర్జీ రీడింగ రూమ్" నడుపుటకు, దీని ఏర్పాటు నిమిత్తం శ్రీ సోము వీరయ్య, కె. చిన్నబాలకోటయ్య, పి. వెంకటరావుతో ఒక సంఘం ఏర్పాటు చేస్తూ తీర్మానించారు. కార్యదర్శి శ్రీ కాట్రగడ్డ నాంచారయ్య వందనసమర్పణతో సభ ముగిసింది. (స్వ. వి.)

# 'రష్యా బెదరింపులకు లొంగి రాజీనామా చేయడం కల్ల'

## క్రుశ్చేవ్‌కు హామర్షెల్డ్ జవాబు

### తను వైదొలగితే సమితి విచ్ఛిన్నమై చిన్న రాజ్యాలకు రక్షణ పోతుందని హెచ్చరిక

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 4: క్రుశ్చేవ్ బెదరింపులకు జడిసి రాజీనామా ఇచ్చేది లేదని, తను రాజీనామా ఇస్తే "ఐక్యరాజ్యసమితి గాలికి కొట్టుకునిపోతుంది" అని సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్షెల్డ్ నిన్న సర్వ ప్రతినిధి సభలో ఖండితంగా చెప్పారు.

సమితి రక్షణ కావాల్సింది సోవియట్ రష్యావంటి పెద్దపెద్ద రాజ్యాలకు కాదని, చిన్న రాజ్యాలకు మాత్రమే సమితి ముఖ్యంగా చెందుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ స్పష్టపరిచారు.

"ధైర్యముంటే సమితి ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా ఇచ్చి తప్పుకోండి," అని సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ చేసిన సవాలుకు జవాబుగా శ్రీ హామర్ షెల్డ్ "నేను రాజీనామా ఇవ్వనే ఇవ్వను" అని అన్నారు.

ఇంతవరకు సమితి చరిత్రలో కనీ వినీ ఎరుగని సంఘటన నేడు శ్రీ క్రుశ్చేవ్-హామర్షెల్డ్‌ను సవాలుచేయటంతో సంభవించింది.

శ్రీ హామర్ షెల్డ్ జవాబు వినగానే సమితి సమావేశంలో అత్యధిక సంఖ్యాక సభ్యులు పైకిలేచి మిన్నుముట్టేలా హర్షధ్వానాలు చేశారు.

కానీ, శ్రీ క్రుశ్చేవ్ పిడికిలి బిగించి ఎదురుగా ఉన్న బల్లమీద గట్టిగా గుద్దుతూ, ఎలుగెత్తి ఏమేమో కేకలు వేయటం ప్రారంభించారు. ఆయన్ను సమర్థించే కమ్యూనిస్టు వర్గాలు, సోవియట్ ప్రతినిధులు కూడా తమ బాయకుని చేష్టలను అనుకరించారు.

సోవియట్ ప్రధాని సవాలుకు శ్రీ హామర్ షెల్డ్ ఇలా జవాబిచ్చారు:

"రాజీనామా ఇవ్వటం చాలా సులభం. కానీ పదవీభారం వహించటం అంత సులభంకాదు.

"ఏదో ఒక పెద్దరాజ్యం కోరికోరికలకు లొంగిపోవటం కష్టమేమీ కాదు. కానీ అలా చెయ్యకుండా ఉండటం అసలే ప్రధాన విషయం. ఇందుకే నేను అనేకసార్లు అనేకవిధాల ప్రయత్నించానని ఇక్కడి సభ్యులందరికీ తెలుసు.

"తమకు ఈ వ్యవస్థలో రక్షణదొరుకగలదని ఆయాదేశాలు భావిస్తే, నేను వారి భావనను బలపరుస్తూ, పైసూత్రాన్నే మళ్లీ పాటిస్తాను.

"ప్రస్తుత ప్రమాదకరపరిస్థితుల్లో నేను రాజీనామా ఇస్తే, ప్రపంచం వ్యవస్థ గాలికి కొట్టుకుపోతుంది.

"కానీ, నేనాపని చెయ్యను. తమ భవిష్యత్తును ఈసమితిలోనే నిర్ణయించుకోగల ఆయా దేశాలయెడ నాకు చాలా బాధ్యతలున్నాయి.

"సోవియట్ యూనియన్‌కుకాని, తదితర పెద్ద రాజ్యాలకుకాని, సమితి రక్షణ అక్కర్లేదు. రక్షణ కావలసింది "మిగతావారికే."

"అందుచేత పెద్ద రాజ్యాలకుగాక మిగతావారికి మాత్రమే ఈ వ్యవస్థ ప్రముఖంగా చెందుతుంది. దీనిని వినియోగించుకొని, రక్షించాలనే వారి విజ్ఞానాన్ని నేను విశ్వసిస్తున్నాను."

శ్రీ హామర్షెల్డ్ శ్రీ క్రుశ్చేవ్‌కు పై విధంగా చెప్పిన సమాధానం సభికులను అనేకసార్లు ఉత్తేజపరిచింది. సభ్యులుచేసే సుదీర్ఘ హర్షధ్వానాలవల్ల శ్రీ హామర్షెల్డ్ అప్పుడప్పుడు కొంచంసేపు ఆగాల్సి వచ్చింది.

సభ్యులు శ్రీ హామర్షెల్డుకు విజయసూచకంగా పెద్దపెట్టున హర్ష నినాదాలు చేసేటప్పటికి శ్రీ క్రుశ్చేవ్ కోపం పట్టలేక రెండు చేతులతోను శక్తివంతా వినియోగించి బల్లను గట్టిగా గుద్దటం ప్రారంభించారు. శ్రీ గ్రోమికో, ఇతర సోవియట్ వర్గాలవారు కూడా అదే విధంగా హంగామా చేశాయి. సభ్యుల నినాదాల మధ్య శ్రీ క్రుశ్చేవ్ చేసిన కేకలు ఎవరికీ విన్పించలేదు.

### అమెరికా ప్రతినిధి ప్రశంస

ఐక్యరాజ్య సమితి, అక్టోబర్ 3: సమితి ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసేది లేదని శ్రీ హామర్షెల్డ్ ప్రకటించటం 'ఆయన మహాధైర్యశాలి' అని నిరూపిస్తున్నది. అని అమెరికా ప్రధాన ప్రతినిధి కేబ్బ్ వాడ్స్‌వర్త్ నేడిక్కడ అన్నారు.

శ్రీ వాడ్స్‌వర్త్ ఇలా అన్నారు: తన చేతులో శ్రీ క్రుశ్చేవ్ బల్లను మోదుతూ కేకలు పెట్టటంవల్ల శ్రీ హామర్షెల్డ్ విధానం ఆయనకు నచ్చలేదని తేలిపోతోంది.

సమితి కార్యదర్శి పదవిని రద్దు చేయాలని, దాని స్థానంలో ఒక పాలక సంఘాన్ని నియమించాలని శ్రీ క్రుశ్చేవ్ శ్రీ సుక్రుమా (ఘనా అధ్యక్షుడు) ఆదేశించిన సవరణలు ఏ మాత్రం పనిచేయవు సమితి కార్యదర్శి స్థానంలో త్రిసభ్య కార్యవర్గాన్ని నియమించాలని శ్రీ క్రుశ్చేవ్ మాటలను లెక్కచేస్తే, సమితిని సర్వవినాశనం చేయటానికి నిశ్చయించుకున్నట్లే అవుతుంది."

### అమెరికాకు లొంగాడని సోవియట్ వ్యాఖ్య

తన పదవికి రాజీనామా చేసేది లేదని శ్రీ హామర్షెల్డ్ చేసిన ప్రకటనపై సోవియట్ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానిస్తూ "ఆయన (శ్రీ హామర్షెల్డ్) అమెరికా కోరికను మాటాడాడు" అని అన్నారు.

# మన్‌హాటన్‌లో కమ్యూనిస్టు వ్యతిరేకుల ప్రదర్శనలు

న్యూయార్కు, అక్టోబర్ 2: కమ్యూనిస్టు వ్యతిరేక ప్రదర్శనలు, లక్షమందికి పైగా నిన్న హంగరీ ప్రతినిధి వర్గం కార్యాలయం యెదుట పికెటింగ్ జరిపారు. తర్వాత యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో నివాసభవనం ఎదుటగూడా ఊరేగింపుగా వెళ్ళారు. వీళ్ళంతా పోలిష్‌జాతి అమెరికన్లు, వివిధ జాతీయ కలవుదినం సందర్భంగా "క్రుశ్చేవ్ - పోలాండ్ నుండి వెళ్ళిపోవాలి" అని వ్రాసిన అట్టలతో ఊరేగింపు జరిపారు.

హంగరీ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నివాసభవనం యెదుట "హంతకుడు" "ఉరితీసే కిరాతి" అని వ్రాసిన అట్టలతో 100 మంది ప్రదర్శకులు పికెటింగు జరపడము కార్యదర్శి శ్రీ జానోష్ కాదర్ చూచారు.

"యుగోస్లావియాకు అమెరికా సహాయం ఆపుచేయాలి" అని కోరుతూ 'సర్బ్', క్రొవాటియన్ కాందిశీకులు శ్రీ టిటో నివాసభవనం యెదుట పికెటింగ్ జరిపారు.

# ఆంధ్రబ్యాంకు ఉద్యోగి హత్య:

# పాకిస్తాన్ పోలీసులచే జోగీందర్ అరెస్టు

## నేరంచేసినట్లు ఒప్పుకోలు: మద్రాసుకు తెచ్చే ప్రయత్నం

కరాచీ, అక్టోబర్ 3: 1958 నవంబరులో జరిగిన ఆంధ్ర బ్యాంకు ఉద్యోగి సూర్యనారాయణ హత్యతో సంబంధమున్నట్లు అనుమానమువున్న జోగీందర్ సింగ్‌ను హైదరాబాద్ (సింధ్)లో అరెస్టు చేసినట్లు ఇక్కడికి అందిన వర్తమానంద్వారా తెలుస్తున్నది.

సెక్కును మార్చుకొని బ్యాంకుకు తిరిగి వెడుతూవుండగా మరో ఇద్దరితో కలిసి సూర్యనారాయణనుహత్య చేసినట్లు మహమ్మద్ యాకూబ్ అనే పేరుకూడావున్న జోగీందర్ సింగ్ వప్పుకున్నాడు. హత్య జరిగినతరువాత కలకత్తామీదుగా పాకిస్తాన్‌కు చేరినట్లు చెప్పాడు. కరాచీలో కొన్నాళ్లువుండి హైదరాబాద్ చేరాడు. ముల్తాన్, లాహోర్‌లకు ప్రయాణమవుతూవుండగా అరెస్టు చేశారు.

గత రెండేళ్ళనుండి భారతీయ పౌరుడైన జోగీందర్ సింగ్ పాస్‌పోర్టు లేకుండా పాకిస్తాన్‌లో వుంటున్నట్లు పాకిస్తాన్ పోలీసులు అంటున్నారు.

### మద్రాసుకు తీసుకొని వచ్చుటకు యత్నం

మద్రాసు, అక్టోబరు 3: జోగీందర్ సింగ్‌ను సాధ్యమైనంత త్వరగా అదుపులోనికి తీసుకొని పైవున్న నేరవిచారణ జరిపించుటకు పోలీసు ఉద్యోగులు నేటి రాత్రి సమావేశమవుతున్నారు.

సూర్యనారాయణను హత్య చేసిన అనంతరం జోగీందర్ సింగ్ పాకిస్తాన్‌కు చేరివుంటాడని అనుమానించారు. ఈ సందర్భములో త్రిపురా ప్రాంతి ఇన్‌స్పెక్టరు శ్రీ రాంసింగ్ రెండుపార్లు పాకిస్తాన్ వెళ్ళివచ్చారు కాని ప్రయోజనము లేకపోయింది. తరువాతి నిరుడు విజయకుమార్ దొరికిన ప్రాంతములో అన్వేషించవలసిందిగా వుత్తర్వు చేశారు.

హత్య జరిగిన మర్నాడు అరెస్టు అయిన విజయకుమార్ నారాయణస్వాములపై సమగ్ర విచారణ జరిగి విజయకుమార్‌కు ఉరిశిక్ష, నారాయణస్వామికి యావజ్జీవ కారాగారము విధించారు. జోగీందర్ సింగ్ మీద కేసు అమల్లో వుంది.

1958 నవంబరు 14 తేదీన మధ్యాహ్నం 12-30 గంటలు 1-30 మధ్యనాత్ దీపరోడ్డులో రు 13 వేల రూపాయలు సెక్కును మార్చుకొని వెడుతున్న ఆంధ్రా బ్యాంకు, త్యాగరాయనగర్ బ్రాంచి సబ్ - ఏజంటుగా వ్యవహరిస్తున్న సూర్యనారాయణను నారాయణస్వామి తాలూకు యం. ఎస్. సి 6130 కారులో ఎక్కించి నారాయణస్వామి కారు నడుపుతూ వుండగా జోగీందర్ సింగ్, విజయ



ఇటీవల తాడేపల్లిగూడెంలో స్కౌట్‌మాస్టర్ల శిక్షణపొందిన పశ్చిమ గోదావరిజిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు.
మధ్య కుర్చీలలోనివారు: శ్రీ గోపాలస్వామి (తాడేపల్లిగూడెం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు), రెండవవారు క్యాంపు ఆఫీసరు శ్రీ టి. ఎస్. ఎస్. శర్మ (రాష్ట్ర) అసిస్టెంటు ఆర్గనైజింగ్ కమిషనరు.)

# రాజమండ్రి వాణిజ్యమండలి

## నూతన కార్యవర్గం ఎన్నిక

రాజమండ్రి, అక్టోబరు 3: రాజమండ్రి వాణిజ్యమండలి వార్షిక సర్వసభ్య సమావేశం సెప్టెంబరు 27 వ తేదీ సాయంత్రం వారి కార్యాలయంలో శ్రీ జీవతి రామమోహనరావు అధ్యక్షతన జరిగింది. సంఘ నివేదిక, ఆడిటు చేయబడిన ఆదాయ వ్యయాల వేదిక ఆమోదించబడినవి.

ఈ సంవత్సరానికి తిరిగి శ్రీ ద్రోణంరాజు కామేశ్వరరావును అడిటరుగా నియమించుకుంటూ తీర్మానించారు.

శ్రీ జీవతి రామమోహనరావు తిరిగి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. యీ క్రిందివారితో కార్యనిర్వాహకవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.

ఉపాధ్యక్షులు: ఘంటా బాపయ్య భాదరి; కొత్త సీతారామస్వామి కార్యదర్శి కొవ్వూరి నాగిరెడ్డి, కోశాధికారి - సీట్ సంపత్కుమారబాంగ్,

సభ్యులు: సర్వశ్రీ పాదర్తి కృష్ణమూర్తి, వజ్రపోతిరాజు, ఆనాల వెంకటప్పారావు, చక్కా వెంకటేశ్వర్లు, గ్రంథి నాగభూషణం, వాక అప్పలస్వామి, పాపూల్చండ్ మదన్‌రాజ్, పచ్చిగోళ్ళ వెంకటేశ్వరరావు, గ్రంథి సుబ్బారావు, గ్రంథి కోదండరామారావు, కొత్త సూర్యనారాయణమూర్తి, చల్లా అప్పారావు, తడవర్తి వెంకటస్వామి, ఉప్పలపాటి గంగాధరం, దొంతల తాతారావు శ్రీ కాళోళిపు సత్యానందం, కాళీపీర శంకరం, బలభద్ర వెంకటరాజు, దాసరి సుబ్బారావు, పల్లమిల్లి పర్వేశ్వరరావు, గోకవరపు వెంకటరత్నం, పరచూరి వెంకటేశ్వర్లు, వెత్సా సుబ్రహ్మణ్యం, కక్కిరాల ఆత్మారాంగార్లు.

స్వంత కార్యాలయ భవనానికిగాను నిధివసూలు చేయాలని తీర్మానించారు. భవన నిర్మాణ సంఘముగా శ్రీయుతులు జీవతి రామమోహనరావు, వెత్సా సుబ్రహ్మణ్యం, సీట్ సంపత్కుమార్, కొత్త సీతారామస్వామిన ఎన్నుకున్నారు.

# నదీజలాల పంపిణీ: మహారాష్ట్ర మైసూరుల కోర్కెలు విపరీతం

## 51 ఒప్పందాన్ని మార్చడానికి సన్నేహా ఒప్పుకొనేదిలేదని శ్రీ అల్లూరి స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 4: కృష్ణా, గోదావరి నదీజలాల పంపకాన్నిగురించి మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు విచిత్రమైన కోర్కెలను తెలుపుతున్నాయి. ఈ విపరీతమైన కోర్కెలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముగాని, ప్రజలుగానిఎన్నటికీ అంగీకరించజాలరు. 1951 లో జరిగిన పప్పందానికి చిన్న సర్దుబాట్లు తప్పితే అసలు పప్పందానికే మొప్పము తెచ్చే ఎట్టి ప్రతిపాదనలు గాని మేము పరిశీలింపబోవడములేదు. అయితే మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు సమర్పించిన నివేదికొంశాలను పరిశీలించి ఆ కోర్కెలు ఎంత అసమంజసములో ఆ యా ప్రభుత్వాలకు రెండు మాసాల్లోగా తెలుపుతాము"అని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాల పబ్లిక్ వర్క్సు మంత్రుల ప్రకటనలకు సమాధానముగా ఇవాళ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

శ్రీ సత్యనారాయణరాజు పత్రికా ప్రతినిధులకు ఈ విధముగా సమాధానము చెప్పారు: "అసలు ఈ అంతరరాష్ట్రీయ సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో కేంద్ర జల విద్యుత్ మండలి వారు రాష్ట్రాల పునర్నిర్మాణమువల్ల మారిన ప్రాంతాలవద్దట్టాల చిన్న సర్దుబాట్లు చేసుకోవడానికేనని నిర్దుష్టముగా చెప్పారు.

చిన్న సర్దుబాట్లు చేసుకోవడానికని వచ్చి మైసూరు మహారాష్ట్ర మంత్రులు అసలు పప్పందాన్నే ప్రశ్నించడము చాలా ఆశ్చర్యముగా వుంది. పదిహేళ్ళ క్రితము కోర్టులో పరిష్కారమైన కేసులో తాము సాక్ష్యపరంజామను సంతృప్తికరముగా ఇవ్వలేక పోయామనీ అందువల్ల ఆకేసువిచారణ మళ్లీ తీసుకోవాలని ఏవాదిగాని చెప్పడము మొదలు పెడితే ఎల్లా వుంటుందో మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాలస్థితి అదే విధముగా వుంది. 1951 పప్పందము జరిగినప్పుడు ఆయారాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు హాజరయ్యారు. దానికి ఆయా ప్రతినిధులు అంగీకరించారు. అయితే వ్రాత పూర్వకముగా దానిపై పునః ఆమోదముద్ర, వేయలేదని మైసూరు పబ్లిక్ వర్క్సు మంత్రి వాదము. బొంబాయి ముఖ్యమంత్రి గోదావరి, కృష్ణాజలాల పంపకము ఇప్పుడు తమకు తృప్తికరముగా లేదనీ, మహారాష్ట్రంలో చాలా ప్రాజక్టులు కట్టుకోవలసి వుందనీ దానికి అనుగుణముగా పప్పందము మారాలనీ కోరటము మరీ విచిత్రముగావుంది. ఏ రాష్ట్ర ప్రభుత్వముగాని ఆ యా రాష్ట్ర పూర్వ ప్రభుత్వాలు చేసుకున్న పప్పందాలను గౌరవించటము ధర్మము. అసలు పునర్విమర్శ అనేది అవసరమని ఎవరైనా తలిస్తే 25 ఏళ్లు తరువాతే ఆలోచించాలిగాని ఈ మధ్యకాలములో పునర్విమర్శ చేసే అవకాశమేలేదు. మైసూరు మంత్రి తమ శాసనసభయొక్క బలముతో తాము వచ్చామని కృష్ణాజలాలను నూటికి 27 వంతులు తమ కిస్తాడు వున్న నీటిని 40 వంతులకు పెంచాలని కోరడము సమంజసముగాలేదు. ఆంధ్రలో ప్రజలుగాని, ప్రభుత్వముగాని 1951 లో ప్రవేశపెట్టిన పరిశీలించి నిర్ణయించిన పప్పందము మారటానికి అణుమాత్రము అంగీకరించరు. ఇందుకోసము కొత్తగా ప్రవేశపెట్టిన ఘంటా వేయాలనడము అర్థములేదు. దానికి అంగీకరిస్తేతగాదావున్నదని అంగీకరించినట్లే. ఈ విషయంలో అసలు తగాదావున్నదని ఆంధ్రప్రభుత్వము పప్పుకోవడములేదు. శ్రీశైలంగాని, పోచంపాడు ప్రాజక్టుగాని ఎల్లావస్తాయో చూస్తామని బొంబాయి ముఖ్యమంత్రిచేసే బెదిరింపులకు ఆంధ్రులు జంకేవారుగారు. ఎల్లారావో మేమూ చూస్తాం. ఆంధ్రప్రదేశ్‌లోని నాయకులలో ఎట్టి వ్యక్తిగత విభేధాలువున్నా ఈ పని మధ్యలో కృష్ణా, గోదావరిజలాల పంపకముగూర్చి 1951 లో జరిగిన పప్పందము మారరాదని ఆంధ్రులంతా ఒక్కనినవలె ముక్తకంఠముతో కోరగలరు."

# దక్షిణాఫ్రికాలో నేడే జనవాక్యం

## రిపబ్లిక్, రాచస్వామ్యాలపై 15 లక్షల 'శ్వేతు'ల నిర్ణయం

జోహానెస్‌బర్గ్, అక్టోబర్ 4: దక్షిణాఫ్రికా యూనియన్ రిపబ్లిక్‌గా రూపొందేదీలేక ఇప్పుడున్నవిధంగా రాచస్వామ్య వ్యవస్థగానే ఉండిపోయేదీ నిర్ణయించటానికి రేపు దేశవ్యాప్తంగా జరుగనున్న జనవాక్య సేకరణలో 15 లక్షల పైచిలుకు శ్వేతజాతులు వోటుచేస్తారు.

'నీకు రిపబ్లిక్ ఇవ్వమేనా?' అన్న ప్రశ్నకు, 'అవును', 'కాదు' అని ఇచ్చే ప్రతి వోటరు సమాధానాన్ని పరిశీలిస్తారు.

ఇతర పార్టీలు, ముఖ్యంగా ఇంగ్లీషు మాట్లాడే శ్వేతజాతులు గట్టిగా ప్రతిఘటిస్తున్నప్పటికీ, ఈ జనవాక్యాన్ని తామే గెలుస్తామని డా. వెర్వర్డ్ జాతీయప్రభుత్వం నమ్మకంతో ఉంది.

ప్రభుత్వమే గనుక గెలుపొందితే పత్రికలలో రిపబ్లికన్ ప్రభుత్వ ప్రకటనకు జనవరిలో జరుగనున్న పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రవేశపెడుతుంది. అట్లాకాకుండా ఓడిపోవటమే సంభవిస్తే ప్రభుత్వానికి ఘోర పరాజయమని చెప్పవలసి ఉంటుంది. ఆ తరువాత వరుసగా అనేక రాజకీయ పరిణామాలు గూడా బయలుదేరవచ్చు.

ఆఫ్రికన్లు, ఆసియావారు, ఇంకా దక్షిణాఫ్రికాలో నోటుహక్కు ఉన్న వర్ణజాతులు - వీరెవరికీ అవకాశం ఇవ్వకుండా ఒక్క శ్వేతజాతులకు మాత్రమే ఈ జనవాక్యాన్ని పరిమితం చేశారు.

# సమితికి మళ్ళీ ఐక్యరాకపోవచ్చు

న్యూయార్క్, అక్టోబరు 2: "సమితి సర్వసభ్య సమావేశాలు ముగిసేలోపల మరల న్యూయార్క్‌కు రాజాలనని భావిస్తున్నాను," అని శ్రీ ఐసెన్‌హోవర్ న్యూయార్క్ పోలీసు కమిషనరుకు వ్రాసిన లేఖలో సూచించారు.

# గ్రంథాలయాల అభివృద్ధి

## ఆసియా ప్రాంతీయ సదస్సులో చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: గ్రంథాలయాల సమస్యలు, వాటిఅభివృద్ధి విషయాలపై చర్చించేందుకు ప్రపంచవిజ్ఞాన సమితిలాంటి అంతర్జాతీయ సంస్థలు, దక్షిణ ఆసియాదేశాలనుండి సుమారు 60 మంది గ్రంథాలయశాస్త్ర నిపుణులు నేడు ఇక్కడ దక్షిణఆసియాప్రాంతీయ సదస్సుకు హాజరైనారు.

ఢిల్లీలో గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రాంతీయ సదస్సు జరుగడం ఇది రెండవతూరీ. భారతీ ప్రభ్వం ప్రపంచ విజ్ఞానసమితి సహకారంతో ఈ సదస్సును ఏర్పాటు చేసింది. చర్చాగోష్ఠి 12 దినాలు జరుగుతుంది.

ఈ సదస్సుకు కేంద్ర విద్యాశాఖ మంత్రి డా॥ శ్రీమతి ప్రారంభోత్సవం చేస్తూ "దేశ సాంస్కృతిక విలువలను కాపాడేబదుకు, సద్భావాలను అభివృద్ధి పరచేందుకు గ్రంథాలయాలకు సరైన పుస్తకాలను ఎంచుకోవటము అవసరము. తాత్కాలిక విలువగల పుస్తకాలను గ్రంథాలయాల్లో వుంచే ధోరణి ఉన్నది" అన్నారు.

విద్యాభివృద్ధిలో ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన దేశాల్లో గ్రంథాలయాల విలువలను నొక్కి చెబుతూ భారతదేశంలో గ్రంథాలయాల స్థాపనాభివృద్ధులకు భారతప్రభుత్వం తీసుకున్న చర్యలు తెల్పారు. డా॥ శ్రీమతి ఇంకా యిలా అన్నారు.

"సార్వజనీన గ్రంథాలయ విధానం ఏర్పాటుకు భారతప్రభుత్వం సమూనా శాసనం ప్రతిపాదిస్తున్నది. మానవ ప్రణాళికాంతానికి ప్రతి 320 జిల్లాలకు ఒక పబ్లిక్ లైబ్రరి ఉండాలని ప్రతిపాదించబడినది. జిల్లా గ్రంథాలయాలు, రాష్ట్రగ్రంథాలయాలు, జాతీయగ్రంథాలయం ఒకదానితో ఒకటి సంబంధం కలిగివుంటవి. ఉచిత నిర్బంధ విద్యా విధానము అమలు జరిగినప్పుడు సార్వజనీన గ్రంథాలయ విధానం తప్పనిసరిగా అవసరమవుతుంది. ప్రస్తుతం భారత్‌లో 32 వేల గ్రంథాలయాలున్నవి. కాని అన్నీ మంచి స్థితిలో లేవు. జాతీయాభివృద్ధి గ్రంథాలయాల అభివృద్ధికి కూడా తోడ్పడింది.

పబ్లిక్ లైబ్రరీల ఏర్పాటువల్ల ప్రజలు ఆయిష్టమైన రచనల చదువడం తొలగిపోయింది.

గ్రంథాలయ అభివృద్ధితో పాటు మంచి సాహిత్య రచనల చౌక ధరలకు అందజేయవలసిన అవసరం కూడా వున్నది. మంచి శాస్త్రీయ, సాంకేతిక విషయాలుగల పుస్తకాల సేకరణకు విదేశ సంస్థలతో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసున్నది.

ప్రపంచ విజ్ఞానసమితి డైరుక్టర్-జనరల్ సందేశము

ఆసియా ప్రాంతంలో జీవన ప్రమాణాలను పెంచేందుకు, విద్యావ్యాప్తికి గ్రంథాలయాలు ముఖ్యావసరము. పబ్లిక్ లైబ్రరీల ఏర్పాటుచేసి, పాతవాటిని అభివృద్ధిపరచవలసిన అవసరమున్నది. విశ్వవిద్యాలయ గ్రంథాలయాలను ఆధునికంగా మార్చటంలో ఆలస్యం జరుగుతున్నది. గ్రంథాలయాల ఉద్దేశ్యాలను సరిగా అర్థము చేసుకోక పోవడమే వాటి సత్వర అభివృద్ధి నిరోధానికి కారణము. (స్వ. వి.)

# పాఠాలకు బదులు పొలం పనులు

## ఆత్కూరు మహిళా విద్యాకేంద్రంపై మంత్రికి ఫిర్యాదు

విజయవాడ, సెప్టెంబరు 30: కృష్ణాజిల్లా ఆత్కూరులోని మహిళా వయోజన విద్యాకేంద్రంలో విద్యార్థినులకు పాఠాలు చెప్పడానికిమారు వారిచేత సొంతి పొలాలలో పనిచేయిస్తున్నారని, నిన్న సాయంకాలం ఇక్కడ ప్రభుత్వ అతిథి భవనంలో కేంద్రప్రభుత్వ సమాజ వికాస శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తికి ముగ్గురు విద్యార్థినులు విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. ఈ పాఠశాల నిర్వహణపై తక్షణమే విచారణ జరపాలని కూడ కోరారు. (స్వ. వి.)

# అంబర్ చరఖాల పేరిట డబ్బు దోపిడి

## శ్రీ అల్లూరి బాపనీడు ఆరోపణ

(స్వకీయ విలేఖరి)

తాడేపల్లిగూడెం, అక్టోబరు 3: పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపనీడు (ఎం. ఎల్. ఏ) స్థానిక ఆదర్శ మహిళాసంస్థ చతుర్థ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించగా అంబర్ చరఖాపేరుతో "ఒక దోపిడీ వ్యాపారం" జరుగుతున్నదని, "పొగలేని పొయ్యి"కూడా ఉపయోగంలేదని విమర్శించారు. పాఠశాలల సామ్యతినే స్తున్నారని, సంస్థలులేకుండానే గ్రాంటులు పొందుతున్నారని, పిల్లలసంఖ్య లేకపోయినా వున్నట్టు చూపుతున్నారని ఆరోపించారు.

సభాధ్యక్షులు శ్రీ అల్లూరి బాపనీడు ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఏవైన సంఘానికి ఉపకరించే విధంగా నిర్వహిస్తే ముందుకువస్తాయి. సంఘ పురోభివృద్ధికి ఎంతవరకు సహాయపడుతున్నాయని, తేలుసుకోవలసి వున్నది. నూటికి 50 మంది స్త్రీలు వున్నారు. స్త్రీలు ఏ విధంగా వెనుకబడ్డారు? స్త్రీ యోగ్యంలేని కార్యక్రమమే లేదు. స్త్రీలు ఎక్కువగౌరవం పొందడానికి సాధకావుంది. సమాజమైన- ప్రకృతి సిద్ధమైన అడ్డంకులు వున్నాయి. వాటిని తొలగించడం సాధ్యపడదు. వేదకాలంనుంచి స్త్రీలకు స్థానం వుంది. ఇప్పుడు హెచ్చుగా మహిళలు సాంఘిక పురోగమనంలో పాల్గొంటున్నారు. ఆదర్శ మహిళాసంస్థలు. కేవలం విద్యకేగాకుండా, కొత్తపద్ధతులను అవలంబించాలి. ఆడంబర విలాసములకు తావుయివ్వకుండ తమకువచ్చే ఆదాయంతో కుటుంబమును పోషించుకోవాలి. మధ్యతరగతి కుటుంబాలలో పురుషుడు ఒక్కడూ సంపాదించేడబ్బుతో పిల్లలను పోషించే శక్తిలేదు. కాబట్టి స్త్రీలుకూడా ఆర్జించవచ్చు.

'అంబరుచరఖా' గురించి చెపుతూ, దానికి నేను వ్యతిరేకం. ఇది ఒక దోపిడీ వ్యాపారంగా నిర్వహించ బడుచున్నది. పావలాదూదిని కొనుగోలుచేసి తిరిగి దాన్నే రూపాయ విలువకు అమ్మటం జరుగుచున్నది. అంబరచరఖా చెడిపోతే బాగుచేయడం కష్టం. ఒక స్త్రీ చరఖా త్రిప్పడం చాలా కష్టం" అన్నారు. ఇక పొగలేనిపొయ్యి కూడ ఉపయోగం లేదని అయితే ప్రచారం యెక్కువగా చేస్తున్నారని అధికారుల మన్నల నిమిత్తం అలాచేస్తున్నారు కాని దానివల్ల ప్రయోజనంలేదని విమర్శించారు కేవలం అంబరుచరఖా స్వప్రయోజనంకోసం చేస్తున్నారన్నారు.

తాను జిల్లాపరిషత్తుఅధ్యక్షులుఅయిన తర్వాతి కొన్ని హైస్కూళ్లు మాడడం తిలస్థించిందనికొన్నిచోట్ల హైస్కూలు కమిటీలు డబ్బు తినేశాయని ఏమైన మిగిలింది ప్రధానోపాధ్యాయులు అనేశారన్నారు. సంస్థలు లేకుండానే గ్రాంటులు పొందుతున్నారనీ హాస్టల్సులో పిల్లలసంఖ్య లేకపోయినా వున్నట్లుగామాపి గ్రాంటులు పొందుతున్నారని, దేవాయాకుల పేర్లతో బోర్డులుకట్టి గ్రాంటులు సంపాదిస్తున్నారని కొబట్టి అవిధంగావుండక నిజాయతీతో సంస్థలను నిర్వహించాలని ఉద్బోధించారు.

ఈ సభలో గూడెం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి కృష్ణారావు జాతీయపతాకంఆవిష్కరించారు. ఈసంస్థ వ్యవస్థాపకురాలైన కీ॥ శే॥ బి. కే. వి. రమణమ్మ చిత్రపటాన్ని కుమారి మోతే వేదకుమారి (యం. పి.) ఆవిష్కరించారు. కీ॥ శే॥ పసల తులశిమ్మగారి (మాజీ డిప్యూటి స్పీకరు శ్రీ పసల సూర్యచంద్రరావు సతీమణి) చిత్రపటాన్ని డాక్టరు కె. ఇందిరాదేవి ఆవిష్కరించారు. కార్యదర్శి నివేదిక సమర్పించినపిదప మెండు నరసింహారావు సభను ప్రారంభించారు. తర్వాత డాక్టరు తేతిలి సత్యనారాయణమూర్తి, బి. రామలింగేశ్వరరావు, యం. అమ్మరాజు, శ్రీమతి పాలెపు శారదాంబ (బందరు బాంచి శిక్షకురాలి) సంస్థ పురోభివృద్ధికి అందరూ చేయుతి నివ్వాలని-రవణమ్మగారి సేవను ప్రశంసించారు. చివరకు సంస్థ బాలికలు 'సలాబిముళ్లు, మన సత్తాలు' అనునాటికలు ప్రదర్శించారు. పురపాలక సంఘ కమిషనర్ శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు బాలికలకు బహుమతులు పంచి పెట్టారు. కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

# దాసరి లక్ష్మణకవికి జెమ్‌షెడ్‌పూర్‌లో సన్మానం

జెమ్‌షెడ్‌పూర్, అక్టోబరు 3: ఇక్కడ ఆంధ్రభక్త శ్రీరామమందిరంలో దేవీ నవరాత్రోత్సవం సందర్భంలో సెప్టెంబరు 29 వ తేదీన పిఠాపురంవాస్తవ్యులు శ్రీ దాసరి లక్ష్మణకవికి సన్మానం జరిగింది.

సభకు శ్రీ వజ్జల కాళిదాసకవి అధ్యక్షత వహించారు. శ్రీ బిందాన నారాయణరావు కవిని సభికులకు పరిచయం చేశారు. శ్రీ లక్ష్మణకవి ప్రసంగం పిమ్మట మందిరం అధ్యక్షులు శ్రీ వంగా వెంకటరాయలునాయుడు కవిని సత్కరించారు. శ్రీ గోలుకొండ అప్పారావు వందనసమర్పణతో సభ ముగిసింది.

# ఇనుపగనుల నిర్వహణ

## పారిశ్రామికుల కిష్టంలేదని తిమ్మారెడ్డి సూచన

హైదరాబాద్, అక్టోబరు 8: ప్రభుత్వ వినియోగము కోసము ఆకట్టి వుంచిన ఇనుము దొరికే ప్రాంతాలను విడుదల చేయుటకు ప్రభుత్వము చేస్తున్నయత్నాలను మాజీమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి తీవ్రముగా విమర్శించారు.

ఈ ప్రాంతాలను వదిలేస్తే ప్రజలలో అపోహలు కలుగుతాయని నిజానికి పర్వేచేయించి ఇనుప ఖనిజము దొరికే ప్రాంతాలను ప్రభుత్వము క్రిందనే వుంచుకోవటం అవసరం అని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

"సంవత్సరం నుండి ముడి ఇనుము ఎగుమతి నిలిచిపోయింది. రెండు లక్షల టన్నుల ఎగుమతికి రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ వాణిజ్యసంస్థలు వప్పందానికి వచ్చారు. ఖనిజముత్రవ్వుటకు స్వంతి కంట్రాక్టర్లను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ వాణిజ్య సంస్థవారు అనుకున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కొలుకు ఇవ్వటానికి అనుమతి ఇవ్వాలన్నారు. సహజముగా జగయ్యపేట, ఖమ్మంమెట్టు ప్రాంతాల నుండి కంట్రాక్టర్లవత్తిడి ఎక్కువ అయింది. మెండర్లు పిలిచి తక్కువ మెండరుకు కంట్రాక్టు ఇవ్వాలని వెనకటిప్రభుత్వములో సూచించారు. ప్రభుత్వవాణిజ్యసంస్థతో కుదుర్చుకున్న వప్పందము ననుసరించి రెండులక్షల టన్నుల ఇనుము ఎగుమతి ద్వారా 10 నుంచి 20 లక్షరూపాయలవరకు సంపాదించవచ్చును" అని తిమ్మారెడ్డి చెప్పారు.

# శ్రీ బి. ఎస్. మూర్తి

విజయవాడ, అక్టోబరు 8: భారత ప్రభుత్వంలో ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి సెప్టెంబరు 29 వ తేదీన మద్రాసు నుంచి ఇక్కడకు వచ్చినప్పుడు శ్రీ పిడికిటి మాధవరావు ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఊటుకూరు నరసింహారావు ప్రభృతులు ఆయనను కలుసుకొని హరిజనాభ్యుదయ సమస్యలపై చర్చలుజరిపారు. రాత్రికి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి శ్రీ మూర్తి ఢిల్లీ వెళ్ళారు.


సినిమానటులు

మీకు సినీనటులు గావాలి, సెలకు మంచి ఆదాయం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి. ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.
BOMBAY FILM SERVICE
(A.P.M.) PHAGWARA (N.R)

రెడ్డి అండ్ కో
రిజిస్టర్డ్
బాల్య, మేహపొడ, చర్మ, సుఖ, వాతధులకు, గ్యారంటీ చికిత్స
శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం H.O. మార్కాపురం తాలూకా నెల్లూరు జిల్లా
కేట్లాగు సలహా ఉచితం

కేశపోషణ రహస్యం
స్వస్తిక్
పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ ఆయిల్
తయారీదారులు: స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్-బొంబాయి

మిడ్‌లాండ్ థియేటర్
మొఘల్ ఎ ఆజమ్
2-30 6-15 10-00
మీ సీట్లు వెంటనే బుక్ చేసికోండి

పాప్లిన్స్
షర్టింగ్స్
నూలుపట్టు దోవతులు
ప్రింటెడ్ వాయిల్స్
రవ సెల్లాలు
RAIPUR MILLS LTD. AHMEDABAD
SANFORIZED
REGISTERED TRADE MARK
రైపూర్ మిల్స్ లిమిటెడ్,
అహమ్మదాబాద్

కొత్త
Kolynos
SUPER WHITE DENTAL CREAM
చాలామంచి టూత్‌పేస్టు అని ప్రశంసించబడినది
పేరుకొండీ ఇనులు కొత్త కోరినోన సూపర్‌వైట్ చాలామంచి టూత్‌పేస్టు అని చెప్పుచున్నారు. వింతకాదు, ఎందుకనగా, అది పంపర్యాలతరబడిగా జరిపిన తీవ్రమైన పరిశోధన ఫలితం.
కొత్త దివ్యమైన రుచి!
కొత్త తెల్ల ట్యూబ్!
3 చురుకైన శుభ్రపరచే పదార్థములు! దీనికితోడు నురుగు! చాలా పొడుపైనది! అరఅంగుళం మాత్రమే చాలును!
Registered Users GEOFFREY MANNERS & CO. PRIVATE LIMITED

మీ సంపాదన, వాంఛలు, ఏవైనా... ఆదాచేయండి
అలాచేస్తే మీరు మనసుపడిన వస్తువులను కొనుక్కోగలరు!
విలవచేసిన మొత్తములు ఎంత చిన్నవైనా, వాటిని బ్యాంక్ ఆఫ్ బరోడా సేవింగ్స్ ఎకౌంటులో వేస్తే వాటిమీద సంవత్సరమునకు 2½% వడ్డీ లభిస్తుంది.
మీ దగ్గర ఒక రూపాయి ఉందా? బ్యాంక్ ఆఫ్ బరోడాలో సేవింగ్స్ ఎకౌంటు ప్రారంభించుట అది చాలును! కావాలన్నపుడు చెక్కు లేక బ్యాంక్‌యొక్క విత్‌డ్రాయల్ ఫారంతో.
సంవత్సరములో 52 సార్లు ముందుగా నోటీసు యివ్వనవసరము లేకుండా యిచ్చినంత మొత్తమును మీ కాలమందు తీసుకోగలరు.
బ్యాంక్ ఆఫ్ బరోడాయొక్క ఏ ఆఫీసులోనైనా మీకు స్నేహపూర్వకమైన సేవ మరియు నిపుణమైన సర్వీసు లభిస్తాయి. పూర్తి వివరములకు మీ స్థానిక బ్రాంచి ఆఫీసును సంప్రదించండి!
ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(1908 సంలో సంస్థాపితము)
హెడ్ ఆఫీసు: బరోడా


Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad. Phone: Madras 2544 & 21747. Hyderabad: 5703.